
# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A4284

www.manananationalistvoice.com    epaper.manananationalistvoice.com








ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 103 | సోమవారం 09 - మార్చి - 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం


### ఏ ఇంట్లో పుట్టినా మహిళలపై

# వివక్ష ఉంటుంది

- జాగృతి అధ్యక్షురాలు కవిత
- పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని వ్యాఖ్య
- మహిళలను ప్రతిరోజు గౌరవించాలన్న కవిత
- మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమం లేదన్న కవిత



**హైదరాబాద్ నేషనల్ వాయిస్ మార్చ్ 9**

పెద్దకులం, చిన్నకులమంటూ ఏదీ లేదని మహిళలందరిదీ ఒకే కులమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఏ ఇంట్లో పుట్టినా సరే వారిపై వివక్ష ఉంటుందని అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. 'గివ్ హర్ స్పేస్' పేరిట పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

- తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు
- రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం- ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ
- ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం



తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి.

### త్వరలోనే తెలంగాణలో

# ఉచిత స్కూటీలు




వివరాలు 2లో


- విద్యార్థినులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీల పంపిణీ
- 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులు
- నగరంలోని డీజిల్ బస్సులు జిల్లాలకు తరలింపు
- ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై జీరో ట్యాక్స్ విధానం
- ప్రజాభవన్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**హైదరాబాద్ నేషనల్ వాయిస్ మార్చ్ 9**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని విద్యార్థినులకు తీపి కబురు అందించారు. చదువుకునే ఆడబిడ్డల ప్రయాణ కష్టాలను తీర్చడంతో పాటు, వారిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తరపున ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటీలను పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. ప్రజాభవన్‌లో ఘనంగా జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సీఎం.. మహిళా సాధికారతకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. ఎన్నికల హామీ మేరకు... త్వరలోనే ఈ ఉచిత స్కూటీల పథకాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..మహిళలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు, గృహలక్ష్మి పథకం ద్వారా సబ్సిడీ గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని గుర్తు చేశారు.

# బెంగాల్ గవర్నర్‌గా, క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే 12 సెంచరీలు చేశా

- మాజీ గవర్నర్ ఆనందబోస్
- అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆకస్మికంగా రాజీనామా చేసిన బోస్



**హైదరాబాద్ నేషనల్ వాయిస్ మార్చ్ 9**

సమయం వచ్చే వరకు రాజీనామాకు గల కారణాలు గోప్యంగా ఉంటాయన్న బోస్ ఓటు వేసేందుకు తిరిగి బెంగాల్ వస్తానన్న ఆనందబోస్‌పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా 1200 రోజులు సేవలందించానని, క్రికెట్ పరిభాషలో చెప్పాలంటే 12 సెంచరీలు చేశానని గవర్నర్ పదవికి రాజీనామా చేసిన ఆనందబోస్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన ఆకస్మికంగా రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది.

### శ్రీలంక తీరంలో ఇరాన్

# యుద్ధనౌకపై దాడి...

- అమెరికా ముందే హెచ్చరించిందా?
- వెంటనే నౌకను వదిలిపెట్టి వెళ్లాలని అమెరికా హెచ్చరించినట్లు వార్తలు
- నౌకలోని ఓ సిబ్బంది తన తండ్రికి ఫోన్ చేసి వెల్లడించడంతో వెలుగులోకి..



కమాండర్ ఆదేశాలను ధిక్కరించి లైఫ్ బోట్లను ఆశ్రయించిన కొంతమంది నావికులుశ్రీలంక దక్షిణ తీరంలో ఇరాన్ యుద్ధ నౌక ఐరిస్ దేనాపై దాడికి ముందు అమెరికా హెచ్చరికలు జారీ చేసిందా? అంటే అవుననే అంటున్నారు. గత నెలలో విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూకు వచ్చిన ఇరాన్ యుద్ధ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా జలాంతర్గామి దాడి చేసి ముంచివేసింది.

### భారత్ మాకు

# ముఖ్యమైన భాగస్వామి

- అందుకే ఆ నిర్ణయం తీసుకున్నాం: ట్రంప్ - రష్యా ఆయిల్ కొనుగోలుకు భారత్‌కు 30 రోజుల గడువు

**నేషనల్ వాయిస్ మార్చ్ 9**

ప్రపంచ ఆయిల్ మార్కెట్‌పై ఒత్తిడి తగ్గించేందుకే ఈ నిర్ణయమన్న ట్రంప్‌రష్యాకు ఎలాంటి ఆర్థిక ప్రయోజనం ఉండదని వెల్లడి"భారత్ మాకు ముఖ్యమైన భాగస్వామి... అందుకే రష్యా ఆయిల్ కొనుగోలు విషయంలో 30 రోజుల పాటు వెసులుబాటు కల్పించాం" అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. పశ్చిమ ఆసియా, గల్ఫ్ ప్రాంతాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రపంచ ఆయిల్ మార్కెట్‌పై పడుతున్న ఒత్తిడిని తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# మూడోసారి

### టీ20 ఛాంపియన్‌గా భారత్..!

**శాంసన్, బుమ్రా దెబ్బకు కుదేలైన న్యూజిలాండ్**



: డిఫెండింగ్ ఛాంపియన్ భారత జట్టు చరిత్ర సృష్టించింది. స్వదేశంలో సంపూర్ణ ఆధిపత్యంతో రికార్డు స్థాయిలో మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను కొల్లగొట్టింది. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో అసలైన ఆటతో న్యూజిలాండ్‌ను చిత్తుగా ఓడించింది టీమిండియా. ఓపెనర్లు సంజూ శాంసన్(89), అభిషేక్ శర్మ(52), ఇషాన్ కిషన్(54)ల మెరుపులతో ప్రత్యర్థిని సగం దెబ్బతీసిన సూర్యకుమార్ యాదవ్ సేన.. బుమ్రా(4-15), అక్షర్ పటేల్(3-27) సంచలన బౌలింగ్‌తో పడగొట్టింది. పరుగు విజయంతో పొట్టి కప్‌లో మరే ఆతిథ్య జట్టుకు సాధ్యపడని విధంగా ప్రపంచకప్‌ను పట్టేసింది. ఈ విక్టరీతో కివీస్ ఫోబియాను.. నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్ భయాన్ని భారత్ అధిగమించింది. స్వదేశంలో టీ20 ప్రపంచకప్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన భారత్ ఛాంపియన్‌గా మురిసిపోయింది. లీగ్ దశను అజేయంగా ముగించి.. సూపర్ 8 తొలి మ్యాచ్‌లోనే దక్షిణాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడిన టీమిండియా అద్భుతంగా పుంజుకుంది. సంజూ శాంసన్(89) మెరుపులతో సెమీస్‌లో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన సూర్యకుమార్ యాదవ్ సేన ఫైనల్లోనూ పంజా విసిరింది.

# సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ దోహదం :

## జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,మార్చి 8 నేషనల్ వాయిస్ :**

ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో పెద్ద ఆరోగ్య సమస్యగా ఉన్న సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఆదివారం సంగారెడ్డి జనరల్ ఆసుపత్రి లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 15 సంవత్సరాల లోపు బాలికలకు జనరల్ ఆసుపత్రి , ఏరియా ఆసుపత్రుల్లో హెచ్‌పివి వ్యాక్సిన్‌ను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల సుమారు 12,500 మంది బాలికలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. ఈ బాలికలందరికీ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక, 99 రోజుల కార్యక్రమం కాలంలో ఉచితంగా వ్యాక్సినేషన్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేపడుతున్న ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా " వసంతరావు ,వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# రాళ్లకత్వలో 286 సర్వేనెంబర్ నుంచి మొరం తరలింపు పై రైతుల ఆందోళన...

. జిన్నారం తహసిల్దార్ కు మెమోరాండం సమర్పించిన రాళ్లకత్వ కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ- . రాళ్లకత్వ గ్రామ ప్రజలు

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,మార్చి 8 నేషనల్ వాయిస్ :**

రాళ్లకత్వలో 286 సర్వే నంబర్ నుంచి మొరం తరలింపుపై రైతుల ఆందోళన తహసీల్దార్‌కు మెమోరాండం రాళ్లకత్వ గ్రామంలో 286 సర్వే నంబర్ నుంచి మొరం ఎల్ఈడి ప్లాంట్‌కు తరలిస్తున్న నేపథ్యంలో స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ భూముల్లో ఉన్న మొరాన్ని తరలించవద్దని కోరుతూ గ్రామ ప్రజలు, రైతులు కలిసి రెవెన్యూ తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఆది గీత రామకృష్ణ మాట్లాడుతూ, 286 సర్వే నంబర్‌లో రైతుల భూముల్లో ఉన్న మొరాన్ని అనుమతి లేకుండా తరలించడం తగదని తెలిపారు. రైతుల హక్కులను కాపాడాలని, వెంటనే మొరం తరలింపును నిలిపివేయాలని అధికారులను కోరారు. గ్రామ ప్రజలు కూడా మాట్లాడుతూ, తమ భూములకు నష్టం కలిగేలా మొరం తరలిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెప్పారు. అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

బొమ్మరెడ్డిగూడెం ఉప సర్పంచ్ రజిని గోపాల్ ఆధ్వర్యంలో

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 8 నేషనల్ వాయిస్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బొమ్మరెడ్డిగూడెం ఉప సర్పంచ్ మూడ్ రజిని గోపాల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవన్ని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఈసందర్భంగా వార్డు మెంబెర్స్ లకు శాలువా తో సన్మానం చేశారు మహిళలు ఆర్థికంగా , రాజకీయంగా సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం వార్డు మెంబెర్స్ లతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్వీట్లు తినిపించారు ఈ కార్యక్రమం లో వార్డు మెంబెర్స్ నీలా రాజు, మేనక గణేష్, స్రవంతి గణపతి, ముత్యాలీ, శాను బాయి లు పాల్గొన్నారు





# సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్ను వాణిజ్య వ్యాపార పన్నులను సకాలంలో చెల్లించాలని

## సంగారెడ్డి మున్సిపల్ ప్రజలను కోరిన కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి.

సకాలంలో పనులు చెల్లించి ఇనాల్టీలు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంగారెడ్డి మున్సిపల్ పరిధిలో ఉన్న వాణిజ్య వ్యాపార వసతి గృహస్థులదేనని కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 8 నేషనల్ వాయిస్ :**







సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో....ఈ రోజు 28 వ వార్డ్ లో వార్డ్ కౌన్సిలర్ మరియు ఎక్స కౌన్సిలర్ ముందు ఉండి ఇంటి పన్నులు చెల్లించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమీషనర్ మాట్లాడుతూ సంగారెడ్డి గృహ మరియు వాణిజ్య యజమానులు 2025-26 ఆర్థిక సంవత్సరం తేదీ మార్చి 31 న ముగిస్తున్నందున 2025-26 సంవత్సరమునకు సంబంధించిన ఇంటి పన్నులు, నల్ల బిల్లులు మరియు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరనీ తెలియజేయడం జరిగినది. పన్నులు చెల్లించని యెడల పెనాల్టీ వల్ల అదనపు ఆర్థిక భారం అవుతుంది. కావున మార్చ్ 31 లోపు మీ వార్డ్ బిల్ కలెక్టర్ కి గాని లేదా ఆఫీస్ కౌంటర్ నందు చెల్లించి తగిన రశీదు పొందగలరని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం సంగారెడ్డి పట్టణంలోని రోడ్ల పైన ఉన్నటువంటి తోపుడు పండ్లు అమ్ముకునే వ్యాపారులను రోడ్డుకు అడ్డంగా కాకుండా వాహనాదారులకు పాదాచారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవాలని వారికి సూచించారు. చెత్తాచెదారం ఏమైనా ఉంటే రోడ్ల పైన కాకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన కుండీలోనే వేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా మార్చుకోవాలని వ్యాపారులను ఉద్దేశించి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# అమీన్పూర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన వివిధ శుభకార్యాలలో పాల్గొన్న

## బి ర్ ఎస్, నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి, మార్చి 8 నేషనల్ వాయిస్ :**

ఈరోజు పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని ఐలాపూర్ తాండాకు చెందిన అర్జున్ నాయక్, నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బి ర్ ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన గృహం శాంతి, సౌభాగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. అనంతరం అమీన్పూర్ డివిజన్ పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామంలో భక్తి శ్రద్ధలతో నిర్వహించిన శ్రీ మల్లన్న స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో కలసి స్వామివారిని దర్శించుకుని గ్రామానికి శాంతి, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో అంజి యాదవ్ మల్లేష్ యాదవ్, రాకేష్ శంకర్ యాదవ్ తో పాటు ఇతర బి ర్ ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు





# పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేసిన

## బిజెపి కౌన్సిలర్ జగన్.

**సంగారెడ్డి జిల్లా,ప్రతినిధి,మార్చి 8 నేషనల్ వాయిస్ :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికురాళ్లకు సన్మానిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకులు మరియు మున్సిపల్ కౌన్సిలర్ కొండాపురం జగన్



# హైకోర్టులో స్టే ఉన్న యదేచ్ఛగా రాళ్లకత్వలో క్రషర్ పనులు

అధికారులు చర్యలు తీసుకోవాలని రాళ్లకత్వ గ్రామస్తుల డిమాండ్

సంబంధిత అధికారులకు మెమొరండం సమర్పించిన రాళ్లకత్వ గ్రామస్తులు

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మార్చి 8 నేషనల్ వాయిస్ :**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం లోని జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న క్రషర్ యూనిట్లపై గతంలో హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా క్రషర్ యజమానులు దొంగచాటుగా పనులు కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాళ్లకత్వ గ్రామానికి చెందిన ప్రజలు సంబంధిత అధికారులను కలిసి హైకోర్టు ఇచ్చిన స్టేటస్ కో ఆర్డర్ ప్రతులను అందజేస్తూ మెమోరాండం సమర్పించారు. కోర్టు స్పష్టంగా పనులు నిలిపివేయాలని ఆదేశించినప్పటికీ, రాత్రి సమయంలో రహస్యంగా క్రషర్ పనులు జరుగుతున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. గ్రామంలో పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా ఈ క్రషర్ యూనిట్లు కొనసాగుతాయనే ఆందోళన వ్యక్తం చేసిన గ్రామస్తులు, అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. రాత్రి, పగలు నిరంతరం మానిటరింగ్ నిర్వహించి ఎటువంటి పనులు జరగకుండా చూడాలని సంబంధిత శాఖలకు విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుని క్రషర్ పనులను పూర్తిగా నిలిపివేయాలని రాళ్లకత్వ గ్రామస్తులు డిమాండ్ చేశారు.



# సదశివపేటలో సైబర్ నేరగాళ్ల వలలో కౌన్సిలర్ భర్త...

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,మార్చి 8 నేషనల్ వాయిస్ :**




సదశివపేట 14 వ వార్డు కౌన్సిలర్ ఉలిగడ్డల ఉమ రాణి భర్త ఉలిగడ్డల నగన్న అకౌంట్ నుండి 7 లక్షల,79 వేలు మాయం శనివారం రాత్రి 8,15 నిమిషాలకు తన అకౌంట్ నుండి రెండు లక్షల 50 వేల చొప్పున మూడు సార్లు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు తన అకౌంట్ చెక్ చేసే లేపే 7 లక్షల 79 వేలు కొట్టేశారని ఆరోపిస్తున్న బాధితుడు వెంటనే పట్టణంలోని పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన భాధితుడు అవగాహన లోపమా అజాగ్రత్త నా... పోలీసులు ఎప్పటికీ అప్పుడు ప్రతిరోజు అవగాహన సదస్సులు పెడుతూ ప్రజలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని సైబర్ మోసాల బరిన పడకూడదని ప్రతి పట్టణంలోనూ ప్రతి పల్లెలోను అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

# సదాశివపేట పట్టణంలోని పిట్టలకేరి హుసేని మైదాన్ వద్ద బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ ఉపవాస దీక్షలు ఆచరిస్తున్న మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ మరియు తమ్ (డిన్నర్) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,మార్చి 8 నేషనల్ వాయిస్ :**

ఈ కార్యక్రమానికి మాజీ హోం మంత్రి మహ్మద్ అలీ, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్, సల్మాన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొని ఉపవాస దీక్షలను విరమించారు. అనంతరం ఏర్పాటు చేసిన తమ్ (డిన్నర్) కార్యక్రమంలో పాల్గొని మైనారిటీ సోదరులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం త్యాగం, సహనం, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. ఈ నెలలో ముస్లింలు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేయడం ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని కోరుకుంటారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మత సామరస్యాన్ని మరింత బలోపేతం చేయవచ్చని నాయకులు పేర్కొన్నారు. మైనారిటీ సోదరులతో కలిసి ఇఫ్తార్‌లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ పాలనలో మైనార్టీలకు పెద్దపీఠం వేస్తు వారి అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉపవాస దీక్షలు పూర్తి చేసిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి అనంతరం తమ్ (డిన్నర్) అందించారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో కొనసాగింది.



# రాజంపేట్ శివాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా, ప్రతినిధి,మార్చి 8 నేషనల్ వాయిస్ :**

సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట్ శివాలయంలో బ్రాహ్మణ సహకార సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలకమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని, మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, కంది మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ జలంధర్ రావు, బ్రాహ్మణ సహకార సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్ పూర్వ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,సమీక్ష

**నాగర్ కర్నూల్ జిల్లా స్థాపర్ మార్చి 8 నేషనల్ వాయిస్**

ఎర్ర మంజిల్‌లోని జలసౌధలో బి ఓ సి ఈ హాల్‌లో ఆదివారం సాగునీటి ఒ కాడ్ శాఖ మంత్రి ఎన్ . ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధ్యక్షతలో మహబూబ్‌నగర్ పూర్వ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో పిఆర్ ఎల్ఐఎస్,కే ఎల్ఐఎస్,ఆర్ బి ఎల్ఐఎస్, జెఎన్ ఎల్ ఐ ఎస్, కోయిలసాగర్, ప్రియదర్శిని జూరాల, మక్తల్--నారాయణపేట--కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. అధికారులు ప్రాజెక్టుల ప్రస్తుత స్థితి, పనుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై వివరాలు సమర్పించారు.కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి తన నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్య సూచనలు, సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రైతులకు సమయానికి సాగునీరు అందేలా ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మంత్రి, సంబంధిత అధికారులకు అవసర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



# పంచమి పర్వదినం ప్రత్యేక పల్లకి సేవ

## పంచామృత అభిషేకం ముడుపు సమర్పణ

**జగిత్యాల ప్రతినిధి మార్చి 08 నేషనల్ వాయిస్:**

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ ధన్వంతరి ఆలయంలో (భానువాసరే ఫాల్గుణ మాసం శుక్ల పక్షం పంచమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం చేశారు.సూర్య భగవానుని విశిష్టత గూర్చి వివరించారు.ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజుని ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టీ గట్టు రాజేందర్,వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్,సహాయ కోశాధికారి గోపి- స్వాతి, ర సహాయ కార్యదర్శి భారతాల రాజ సాగర్,సాయిరాణి,పెద్ది శ్రీనివాస్, ఎలిమిళ్ల సత్యనారాయణ, శ్రీధర్, బాలే వెంకటేష్,ప్రవీణ్ కుమార్ -చైతన్య, మల్లేశం, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



# హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి

**నారాయణఖేడ్ మార్చి 08 నేషనల్ వాయిస్**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో ఈరోజు హెచ్ పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి ప్రారంభించారు.గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా ఈ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి ) వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టబడింది. అనంతరం స్వయాన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బాలికలకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, హెచ్ పి వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌ను 90% వరకు నివారించగలదని, మహిళల ఆరోగ్య రక్షణకు ఇది అత్యంత కీలకమని అన్నారు.14 ఏళ్లు పైబడిన బాలికలు మరియు యువతులు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలనిపిలుపునిచ్చారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు,సిబ్బంది మరియు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.








# హామీలకే పరిమితమవుతున్న మినీ స్టేడియం

## క్రీడాకారుల ఎదురుచూపులు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మార్చి 08, నేషనల్ వాయిస్:**

నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మినీ స్టేడియానికి మోక్షం ఎప్పుడు అవుతుందని పలువురు క్రీడాకారులు ఎదురుచూస్తున్న. ఏండ్లు గడుస్తున్నా మినీ స్టేడి యానికి అడుగు ముందుకు పడడం లేదు. పలువురు క్రీడాకారులు క్రీడ రంగంలో రాణించడానికి మినీ స్టేడియంపై ఆసక్తి చూపుతున్నప్పటికీ అనువైన ఆటస్థలం లేకపో వడంతో నిరాశకు గురవుతున్నారు. మినీ స్టేడియం నిర్మిస్తామని దశాబ్ద కాలంగా పాలకులు హామీలు ఇస్తున్న నేటికీ నెరవేరడం లేదు. ఆటస్థలం లేకపో వడం, గత్యంతరం లేక పాఠశాల మైదానాలే దిక్కయిందని క్రీడాకారులు వాపో తున్నారు. మండల కేంద్రంలో క్రికెట్ టోర్న మెంట్లు నిర్వహించడానికి నిర్వా హకులు ముందుకు వస్తున్నప్పటికీ సరైన ఆట స్థలం లేక వెనుకంజ వేస్తు న్నారు. క్రీడాకా రులను ప్రోత్సహించాలని ఉద్దే శంతో పలువురు మండల, తాలూకా స్థాయిలో క్రికెట్ పోటీలను ఎంతో కష్టం మీద పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నా రు. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవు తున్నాయనే ఉద్దేశంతో పలుమార్లు పాఠశాల సెలవు దినాల్లో క్రీడలను నిర్వ హించాల్సిన దుస్థితి నెలకొందని పలువురు పేర్కొంటున్నారు.









**నేటికీ నెరవేరని పాలకుల హామీ**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో మినీ స్టేడియం నిర్మిస్తామని ప్రతి ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కుతున్న ప్రజా ప్రతినిధులు ఆ తర్వాత మర్చిపోతున్నారు. స్టేడియాన్ని ఎన్నికల నినాదంగా వాడు కుంటారు తప్ప నిర్మించడంలో విఫల మవుతు న్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. మండల కేంద్రంలో జరిగే సమా వేశంలో ప్రజా ప్రతినిధులు మినీ స్టేడియం కోసం కృషి చేస్తామని సమావేశాల్లో చెప్పడం తప్ప ఆచరణలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీంతో పాలకులపై స్థానిక క్రీడాకా రులు మండిపడుతున్నారు. మినీ స్టేడియానికి ప్రభుత్వ స్థలం ఉన్న ప్పటికీ నిర్మాణం చేపట్టక పోవడంపై క్రీడాకారులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ స్థలాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో ముధోల్ లో స్థలం ఉన్నా స్టేడియం కలగానే మిగిలింది. స్థానిక పాఠశాల పక్కన ప్రభుత్వ స్థలం మినీ స్టేడియానికి అనువుగా ఉంది. గతంలో దీన్ని మినీ స్టేడియానికి ఎంపిక చేసినట్లు అధి కారులు పేర్కొంటున్నారు. అయినప్పటికీ మినీ స్టేడియం మంజూరు మాత్రం కావడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామీణ క్రీడాకారులను క్రీడ రంగాల్లో రాణించేందుకు మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని పలువురు క్రీడా కారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

**మినీ స్టేడియం లేక ఇబ్బందులు**

**మస్తాన్ క్రీడాకారుడు**

మినీ స్టేడియం లేకపోవడంతో ఇబ్బం దులకు గురవుతున్నాం. ఆటస్థలం లేక ప్రతిరోజు సాధన చేయడానికి ఇబ్బందిగా ఉంది. పాలకులు మినీ స్టేడియం నిర్మా ణానికి హామీ ఇచ్చినప్పటికీ పట్టిం చుకోవడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం మినీ స్టేడియం నిర్మించాలి.

**క్రీడ పోటీలకు దూరమవుతున్నాం**

**- యోగేష్ పటేల్, క్రీడాకారుడు**

మినీ స్టేడియం లేకపోవడంతో క్రీడ పోటీలకు దూరమవుతు న్నాం. అనువైన మినీ స్టేడియం ఉంటే క్రీడాకారు లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పాల కులు ఎన్నిక ల్లో హామీలు ఇస్తున్నారు తప్ప మినీ స్టేడియం ఊసే లేదు. ప్రభుత్వం స్పందించి స్టేడియం మంజూరు చేయాలి.

**హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారు**

**యోగేష్, క్రీడాకారులు**

పాలకులు ఎన్నికల సమయంలో మినీ స్టేడియం నిర్మిస్తామని చెప్పి విస్మరి స్తున్నారు. మినీ స్టేడియం లేక క్రీడల్లో ప్రతిభ కనబరచకపోతున్నాం పాలకులు స్పందించి మినీ స్టేడియం నిర్మించాలి స్టేడియం నిర్మిస్తే జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రతిభను కనబరుస్తాం.

# మహాత్ముని స్ఫూర్తితో కేసీఆర్ హయాంలో గ్రామాలకు మహర్దశ





- గాంధీ గ్రామ స్వరాజ్యం స్ఫూర్తితో పల్లెల అభివృద్ధికి కేసీఆర్ కృషి
- పదేళ్లలో చౌడారం గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుకున్నాం
- చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామంలో గాంధీ విగ్రహా ఆవిష్కరణ
- గ్రామంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన మాజీ మంత్రి

## ఎమ్మెల్యే హరీష్ రావు

**చిన్నకోడూరు, మార్చి 08, నేషనల్ వాయిస్**

మహాత్ముని స్ఫూర్తితో కేసీఆర్ హయాంలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. చిన్నకోడూరు మండలం చౌడారం గ్రామంలో ఆదివారం గాంధీ విగ్రహం, గ్రామంలో సీసీ కెమెరాలను హరీష్ రావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింసా మార్గదర్శి మహాత్మా గాంధీ జీవితం ఒక గొప్ప సందేశమని చెప్పారు. వారు చూపించిన అహింసా, సత్యాగ్రహ మార్గంలోనే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. గాంధీ బాటలోనే కేసీఆర్, యావత్ తెలంగాణ సమాజం స్వరాష్ట్రం కోసం శాంతియుత పోరాటం చేసి తెలంగాణను సాధించుకున్నామని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్ఫూర్తితో పల్లెల అభివృద్ధికి కేసీఆర్ పాటుపడ్డారని గాంధీజీ కలలు నిజం చేసారన్నారు. 60ఏళ్లలో చేయని అభివృద్ధిని కేసీఆర్ హయాంలో గ్రామాల అభివృద్ధి చేసి గ్రామాల స్వరూపాలను మార్చారని చెప్పారు. పల్లెల్లో తాగునీరు, మిషన్ భగీరథ పల్లె ప్రగతి, గ్రామాల సమగ్ర అభివృద్ధి రైతులకు భరోసా, రైతు బంధు, రైతుబీమా లాంటి ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో చౌడారం గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకొని ఆదర్శంగా నిలుపుకున్నామని, ఐక్యతతో ఉండి మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. గ్రామానికి ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందన్నారు.

# హెచ్పివి టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం







- టీకాతో గర్భాశయముఖ ద్వారా క్యాన్సర్ను నివారించండి
- తల్లిదండ్రులకు వారి పిల్లలకు టీకా తీసుకునేలా అవగాహన కల్పించాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హేమావతి
- సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్పీవీ టీకాను ప్రారంభించిన కలెక్టర్


**సిద్దిపేట జిల్లా ప్రతినిధి మార్చి 08, నేషనల్ వాయిస్:**

హెచ్పివీ టీకా మీబిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచమని, టీకాతో నివారించవచ్చని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ హైమావతి సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో ఆదివారం హెచ్పీవీ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మన జిల్లాలో 6 కేంద్రాల్లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లాలో ఉన్న 10147 మంది 14 సంవత్సరాల బాలికలందరూ హెచ్పివి వ్యాక్సిన్ తీసుకొనే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కలిగించి ప్రతి ఒక్క బాలిక తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలని దీని ద్వారా గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారించవచ్చని, ఈ టీకా ఒక డోస్ తీసుకుంటే సరిపోతుందని ప్రజలు ఎలాంటి అపోహలకు గురికా వద్దని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ బాబ్జి, ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ ఐ డాక్టర్ దీప్తి ప్రియాంక, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, డాక్టర్ సదానందం, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సురేష్ బాబు, జనరల్ ఆసుపత్రి వైద్యులు, నాసరుపురా పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎన్సిడి కోఆర్డినేటర్స్ రాజేందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ హాస్టల్ ను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తున్నారా, లేదా అని విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారు చేసే వారితో మాట్లాడి పలు సూచనలు చేసి వారికి వేతనాలు సకాలంలో అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. తర్వాత హాస్టల్ వార్డెన్ తో మాట్లాడి, హాస్టల్ యొక్క సమస్యల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో షేక్ హమీద్ పాషా, ఆళ్ల శివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగా జరుపుకున్న సర్పంచ్. జాయ్ లూసీ

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

ఆదివారం ముచర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి,మహిళా దినోత్సవం సందర్భముగా అగాపే చర్చి లో ప్రార్ధన ద్వారా మహిళలకు దేర్యం చెప్పి సుఖ సంతోషముతో ఉండాలని దీవించి,వాక్యం ద్వారా బలపరిచ్చి మహిళలను గౌరవించి శాలువాలు కప్పి సత్కారించడం జరిగినది.జాయ్ లూసి జాటోత్ ముచర్ల గ్రామ సర్పంచ్



## మహిళల పట్ల వివక్షత వద్దు

**ఖమ్మం, బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 8 :**

మహిళలు అని రంగాల్లో అభివృద్ధి సాధించాలి అంటే పురుషుల సహకారం ఎంతో అవసరమని సమాన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టిస్తారని ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ అన్నారు. స్థానిక పెన్షనర్స్ భవన్లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ దుర్గా దేవి అధ్యక్షతన జరిగిన మహిళా సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను నగర మేయర్ గా ఈ స్థానంలో ఉన్నాను అంటే తన భర్త సహకారమే అని స్త్రీలందరూ విజయం సాధించాలి అంటే పురుష సహకారం ఉండాలని సమాన అవకాశాల ద్వారా అన్ని సాధ్యమవుతాయని అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సులో ఆమె అన్నారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శోభా దేవి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకుంటే కుటుంబం బాగుంటుందని తద్వారా సమాజం బాగుంటుందని నేడు సమాజంలో జరుగుతున్న మూఢనమ్మకాలు అనేక రకాల రుగ్మతలకు వ్యతిరేకంగా చైతన్యవంతమైన పాత్రను నిర్వహించాలని మహిళలకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చేసిన సీనియర్ పెన్షనర్స్ను ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కమిటీ బాధ్యతలు అందరూ కలిసి నగర మేయర్ ను మరియు డాక్టర్ శోభా దేవిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు రాష్ట్ర కార్యదర్శి డి వెంకటేశ్వర్లు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుగుణ రాజేంద్రన్ తోపాటు జిల్లా నాయకులు ఆర్ వెంకట్ నారాయణ, ఎస్ పూర్ణచందర్రావు సాంబశివరావు, జనార్ధన్ కాజా మైనుద్దీన్, పి జానయ్య, బి ఉపేందర్ రావ్ సి బాబురావు తోపాటు జిల్లాలోని 14 యూనిట్ల బాధ్యులు పాల్గొన్నారు.






# సేవకు సెల్యూట్

## ప్రఫుల్ దేశాయ్ మార్గ్ గా రోడ్డు.. కరీంనగర్లో నూతన ఒరవడికి శ్రీకారం

### అలుగునూరులో మున్సిపల్ కమిషనర్‌కు అరుదైన గౌరవం

**కరీంనగర్ నేషనల్ వాయిస్**

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని అలుగునూరు 8వ డివిజన్‌లో ఒక వినూత్న నిర్ణయం తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు గౌరవంగా స్థానిక ప్రజలు ఒక రోడ్డుకు ఆయన పేరును నామకరణం చేయడం ద్వారా కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక99లో భాగంగా ఆదివారం అలుగునూరులో కొత్త రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మనకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ (ఐఏఎస్), 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం తదితరులు పాల్గొన్నారు. అలుగునూరు ప్రాంతంలోని శ్రీ స్వయంభూ లక్ష్మీ గణపతి ఆలయం వరకు నిర్మించనున్న గ్రావెల్ రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్లు, వీధి దీపాలు, హైమాస్ట్ లైట్లు వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎనిమిదవ డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలుగునూరు ప్రాంత అభివృద్ధి కోసం ప్రజలు చాలా రోజుల నుండి రోడ్డు మరియు వీధి దీపాలు లేకుండా ఉన్నారు ప్రజలు చేసిన విజ్ఞప్తిని వెంటనే స్వీకరించి రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు మరియు వీధి దీపాలు మరియు ఐమాక్స్ లైట్స్ పెట్టించినందుకు కృతజ్ఞతగా స్థానిక ప్రజలు, నాయకులు కలిసి ఈ రోడ్డుకు లిలి'ప్రఫుల్ దేశాయ్ మార్గ్'లిలిగా నామకరణం చేశారు. నగర ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్న ఐఏఎస్ అధికారికి గౌరవంగా రోడ్డుకు ఆయన పేరు పెట్టడం అరుదైన ఘటనగా నిలిచింది. ప్రజా సేవలో అంకితభావంతో పనిచేసే అధికారులను గౌరవించే కొత్త సంప్రదాయానికి ఇది







నాంది పలికిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కుసుష్మా భూమేష్ లకు వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ ప్రధానం

**జన్నారం8మార్చి (నేషనల్ వాయిస్)**

మంచిర్యాల జిల్లా పరిధిలో గల జన్నారం మండలంలోని పొనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ లు వాసవీ ఎక్సలెన్సీ అవార్డ్ అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎస్.వి.ఎమ్ గ్రాండ్ హోటల్ లో శుక్రవారం జరిగిన వాసవీ క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు చేతుల మీదుగా గత గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన సందర్భంగాపొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ అవార్డు అందుకున్నారు.అవార్డు అందుకున్న పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ను జిల్లా ఆర్యవైశ్య సంఘము, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సికింద్రాబాద్ కపుల్స్ అధ్యక్షుడు గోలి రమేష్ సెక్రటరీ వినోద్ పసునూరి, ట్రెజరర్ రవి కొండూరి తదితరులు పాల్గొన్నారు.






## కోర్విచల్మా లో మహిళా దినోత్సవ మహోత్సవం

**దండేపల్లి మార్చ్-08(నేషనల్ వాయిస్ )**

దండేపల్లి మండలం కొర్విచల్మ గ్రామంలో నిర్వహించిన. మహిళా దినోత్సవం సందర్భంగా.గ్రామ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్. సార్ల సోనియా కిరణ్ మరియు మొటపలుకుల రాజమణి - కమలాకర్ వార్డ్ మెంబర్ హాజరైన వారు. మహిళలను. ఉద్దేశించి. వారి హక్కుల గురించి భవిష్యత్ లో మరింత ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి.మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో. రాజ మహిళా సమాఖ్య. నాయకురాలు; చెన్న శంకరమ్మ. శనిగారపు గంగమ్మ.దూడ పద్మ అంగన్వాడీ టీచర్.దూడ లత. నెలవంక శనిగారపు. రజవ్వ, కాంగ్రెస్ మండల ఉపాధ్య క్షులు; మోటపాలుకుల తరుణ్. విష్ణు. దూడ మల్లేష్, శనిగారపు మురళీకృష్ణ. (వీ¬రా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి). తదితరులు పాల్గొన్నరు.



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించిన వనమా వాసు

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**




ఖమ్మం జిల్లా తెలుగు దేశం మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు వనమాబివాసు పాల్గొని ప్రస్తుత సమాజంలో మహిళల యొక్క ప్రాముఖ్యతని తెలియచేశారు.వనమా వాసు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి కృషి చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న నందమూరి తారక రామారావు దగ్గర నుంచి.. చంద్రబాబు నాయుడు వరకు మహిళల యొక్క అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని చట్టసభల్లో మరియు తెలుగుదేశం పార్టీలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉండడానికి ప్రధాన కారణం చంద్రబాబు నాయుడు. అని తెలియజేశారు...ఇప్పటికీ కొందరు పురుషులు మహిళల పట్ల ఇంకా అణిచివేత ధోరణి ప్రదర్శిస్తున్నారని వాళ్లు కూడా మారాలని మహిళలను వంటింటికీ పరిమితం చేయొద్దని కోరారు.ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు నడయాడతారనీ దృఢంగా నమ్మిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని స్త్రీ ప్రేమ సముద్రమంతా.. స్త్రీ ధైర్యం అగ్ని గోళమంతా.. స్త్రీ సహనం విశ్వమంతా.. ఇవి అన్ని మీకు ఒక్కరికే సాధ్యం అందుకే మీ శక్తి సామర్థ్యాలు ఉపయోగించుకొని సమాజంలో మీరు ఒక ఆదిపరాశక్తుల తయారవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు


## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!!

### తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ సంకల్పం

### మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల ఆకాంక్ష

**నేషనల్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి స్వయం సమృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ నల్లమల్ల టైగర్ రేవంత్ రెడ్డి ఒక సంకల్ప దీక్షతో సాధికారత దిశగా ముందుకు సాగుతున్నారని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అత్యంత వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగడాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

# మహిళ లేనిదే మానవ మనుగడ లేదు

# మహిళను అన్ని రంగాల్లో ముందుండాలి

## ఎన్.ఎఫ్. ఐ. డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

## మాజీ ఎంపీటీసీ, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెం లక్ష్మీ.

**కరీంనగర్ నేషనల్ వాయిస్**

సమాజంలో మానవ మనుగడకు సృష్టికర్త మహిళా అని, స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు,భారత జాతీయ మహిళా సమాఖ్య కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెం లక్ష్మీ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య జెండాను గూడెం లక్ష్మీ ఎగురవేశారు.మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు,చట్టాలు పాలకులు అమలు చేయాలని,మహిళలలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పాలక ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మహిళల్లో ధైర్యాన్ని మన్నింపాలని, మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల ను అమలు చేయాలని,రాజకీయ, సామాజిక,ఆర్థిక రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పించి మహిళల్లో మనోధైర్యాన్ని నింపాలన్నారు. మహిళలు అధికారిక పదవుల్లో ఉన్నప్పటికీ పురుషుల పెత్తనం కొనసాగుతుందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. సమాజంలో నేటికి మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించడానికి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు వేగవంతం అవుతున్న తరుణంలో మహిళలు వాటిని అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని,ఇంతటి పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో కూడా వరకట్న వేధింపులు జరగడం దారుణమని, అత్యాచారాలకు గానీ, వేధింపులకు గానీ ఎవరైనా పాల్పడితే మహిళలు ధైర్యంగా







ప్రతిఘటించాలని లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య ( ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టే అంజలి,కార్యవర్గ సభ్యురాలు నక్క కేతవ్వ, జిల్లా,నగర నాయకురాళ్లు కసిరెడ్డి లతశ్రీ,ఎలిశెట్టి భారతి, శ్రీలత,గుమ్మడి సుజాత, తుమ్మ సుమ, మున్నీ,రజిత,శారద,గోపు విజయ,వినోద తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

- స్త్రీ భూదేవితో సమానం
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం
- పార్టీలో దివ్యాంగుల సెల్ ఏర్పాటుకు కృషి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం, బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 8 :**

కాంగ్రెస్ పార్టీ అన్ని వేళలా స్త్రీ సంక్షేమానికి కట్టుబడి ఉందని, స్త్రీ భూదేవితో సమానమని అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్త్రీ జాతికి పాదాభివందనం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా దివ్యాంగురాళ్లతో వారి అధ్యక్షులు భవాని చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు వేల్పుల మురళి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నూతి సత్యనారాయణ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు... మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వలన నేటి ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల కొంత ఆలస్యం మాత్రమే, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడానికి ప్రభుత్వానికి గుర్తు చేస్తామని తెలిపారు. జిల్లాలో సుమారు 36 వేల మంది దివ్యాంగులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ వారి కొరకు ప్రత్యేక సెల్ ఏర్పాటుచేసి కమిటీని నియమించి రాజకీయంగా చైతన్యం చేస్తామని హామీ ఇచ్చారు. స్త్రీని గౌరవించడం మన సాంప్రదాయం అన్నారు. స్త్రీ ఓర్పుకు మారుపేరని తెలిపారు. ఎన్ని సమస్యలు వచ్చినా తన కుటుంబాన్ని చక్కదిద్దటం స్త్రీ బాధ్యతగా వ్యవహరిస్తుందని గుర్తు చేశారు. దివ్యాంగుల పెన్షన్లు పెంచడంతోపాటు ఉపాధి వారి పిల్లల చదువులకు కావలసిన ప్రత్యేక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను పురస్కరించుకొని ఖమ్మం ప్రెస్ క్లబ్ లో వికలాంగ మహిళలకు స్వీట్లు పంచి శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం అధ్యక్షురాలు భవాని చౌదరి, తేలూరి సుజాత, మేరుగు నాగమణి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.








# ప్రముఖ రచయిత హెచ్. రమేష్ బాబు కు గద్దర్ ఫిలిం అవార్డ్

## అభినందించిన గాంధీ గ్లోబల్ సాహితి - తెలంగాణ ఆరెకటిక సంఘాల నేతలు

**హైదరాబాద్: నేషనల్ వాయిస్**

ప్రముఖ సినీ జర్నలిస్ట్ రచయిత కాలమిస్ట్ రమేష్ బాబుకు గద్దర్ ఫిలిం అవార్డు లభించింది. 2025 బెస్ట్ సినీ క్రిటిక్ రైటర్ గా ఎంపిక చేశారు.ఆదివారం ఉదయం ఈ సందర్భంగా బడంగ్ పేటలోని నవయుగ ఎన్ క్లేవ్ సర్వోదయ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ సాహితీ అధ్యక్షులు కే గోపాల్ జి అధ్యక్షతన అభినందన సత్కారం జరిగింది. తెలంగాణ అరె కటిక సంఘం అధ్యక్షులు హెచ్. సురేందర్ జి ప్రధాన కార్యదర్శి కర్నే కోట నాగేశ్వరరావు బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు జమాల్పూర్ బాలరాజ్ కలకొండ చందాజీ పరమేశ్వర్ జి ప్రముఖ డిజైనర్ కామ్లే కార్ గిరి బాబు గాంధీ గ్లోబల్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి లకుమారపు చంద్రశేఖర్ లు పాల్గొని హెచ్ రమేష్ బాబు ని అభినందించి సత్కరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ రచయిత సినీ జర్నలిస్టు రమేష్ బాబు మాట్లాడుతూ గద్దర్ ఫిలిం అవార్డులలో భాగంగా ఉత్తమ సినీ కృతిక రైటర్ గా తనను గుర్తించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.దేశ సినీ రంగ చరిత్ర లోతెలంగాణ సినీ చరిత్ర ప్రముఖమైనదని ఈ సందర్భంగా ఆయన



గుర్తు చేశారు అనంతరం ప్రముఖ రచయిత గాంధీ గ్లోబల్ సాహితీ అధ్యక్షులు కే గోపాల్ జి మాట్లాడుతూ నాగర్



కర్నూల్ కు చెందిన ప్రముఖ రచయిత హెచ్ రమేష్ బాబుకు ఎప్పుడో రావాల్సిన సినీ అవార్డులు ఇప్పుడు రావడం సంతోషకరమని భారతదేశ సినీ రంగ చరిత్ర కాంటెంట్ పై గట్టి పట్టు ఉన్న జర్నలిస్ట్ రమేష్ బాబు అని చారిత్రక పరిశోధనలు వివిధ గ్రామాల చరిత్ర ను అధ్యాయం చేసిన గొప్ప రచయిత అని భారతదేశం గర్వించదగ్గ సినీ రచయితల్లో రమేష్ బాబు ఒకరని తెలంగాణ లో మూకీ చిత్రాల నుంచి నేటి వరకు హైదరాబాద్ సినీ రంగానికి గొప్ప చరిత్ర ఉందని రమేష్ బాబు తన పరిశోధన పత్రాల ద్వారా నిరూపించారని కె గోపాల్ జి వివరించారు. 45 సంవత్సరాలుగా పరిశోధనాత్మక వ్యాసాలు పుస్తకాలు రాస్తూ తెలంగాణ ఉద్యమంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హెచ్ రమేష్ బాబు ను ప్రతిష్టాత్మక పద్మ అవార్డులకు సిఫార్సు చేయాలని బీసీ సంఘాల నేత జమాల్పూర్ బాలరాజు కోరారు అనంతరం గాంధీ గ్లోబల్ నాయకులు చంద్రశేఖర్ తెలంగాణ ఆరె కటిక సంఘం అధ్యక్షులు సురేందర్ జి తదితరులు రమేష్ బాబు రచన విధానాల గురించి ప్రసంగించారు.

# స్వర్ణగిరిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఈఓ అమర్నాథ్

**నేషనల్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 08**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆలయ ఈవో అమర్నాథ్,సిపిఆర్ఓ సాయిబాబా,హెచ్ ఆర్ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వర్ణగిరి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ మనులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భూమితో పాటు సమస్త ప్రకృతిని స్త్రీ మూర్తిగా ఆరాధిస్తూ గౌరవిస్తారు.మన భారతీయులు మాతృ దేవోభవ అని దైవంగా పూజిస్తాం.మహిళలకు సమాన అవకాశాలు కల్పించి ప్రోత్సహిస్తే వారు రాణించని రంగం అంటూ ఉండదంటే అతిశయక్తి కాదు.తల్లిగా గృహిణిగా ఆమె అందించే సేవలు అమూల్యమైనవి వెల కట్టలేనివని,స్త్రీ లేకపోతే జననం లేదు.స్త్రీ లేకపోతే గమనం లేదు.స్త్రీ లేకపోతే సృష్టి జీవం లేదు. స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు. మహిళ అంటే కేవలం ప్రేమ సహనం త్యాగమే కాదు.అన్ని రంగాలలో నాణ్యత సామర్థ్యమే తోపాటు స్వశక్తితో సాధికారత సమానత్వం సాధిస్తూ అన్ని రంగాలలో తమ ఉనికిని చాటుతూ సమాజ ప్రగతిలో భాగస్వాములవుతున్నారని తెలిపారు.





# పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి

## సీ పీ ఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్

**నేషనల్ వాయిస్ ఆలేరు మండలం శ్రీజ మార్చి 08**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండల కేంద్రంలో పెంచిన వంట గ్యాస్ సీలిండర్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్ చేశారు.ఆదివారం బీ జే పీ మోడీ ప్రభుత్వం పెంచిన గ్యాస్ సీలిండర్ ధరలను వ్యతిరేకిస్తూ ఆలేరు రైల్వే గేట్ ఆవరణలో కట్టెలు పోయితో వంటచేస్తూ నిరసన తెలుపడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్.జనార్ధన్ మాట్లాడుతూ,ప్రజా సమస్యలను పరిష్కరించడానికి చేతగాని బీ జే పీ మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి ప్రజలపై అదనపు ఆర్థిక భారాలను మోపడాన్ని తీవ్రంగా ఖండించారు.బీ జే పీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 12 సంవత్సరాల కాలంలో లెక్కలేనన్ని సార్లు పెట్రోల్, డీజిల్,వంట గ్యాస్ సిలిండర్ల ధరలను విపరీతంగా పెంచిందని,ధరలను పెంచే,ప్రజలను ముంచే ప్రభుత్వంగా బీ జే పీ పాలన ఉన్నదని ఎద్దేవా చేశారు.బీ జే పీ మోడీ ప్రభుత్వానికి ప్రజల మీద కంటే బడా బడా సంపన్నుల మీద,ప్రజలను దోపిడీ చేసి సంపాదించిన కోట్లాది రూపాయల ఆదాయంను సమకూర్చుకున్న పెట్టుబడిదారుల మీదనే ప్రేమ ఎక్కువని స్పష్టం చేశారు.ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్న కేంద్రంలోని బీ జే పీ ఎన్ డీ యే ప్రభుత్వ తప్పుడు విధానాలను ఎండగట్టాలని అందుకు ప్రజలు పోరాటాలలోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, టంగుటూరు మాజీ సర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,ప్రజా సంఘాల నాయకులు పిన్నపు రెడ్డి రాఘవ రెడ్డి,చిరబోయిన కొమురయ్య,కొమ్మిడి గోపాల్ రెడ్డి,తమ్మడి అంజయ్య,మారుజోడు కుమార్,గోధుమ కొమురయ్య,కడకంచి సత్తయ్య,ఇక్కిరి సంపత్, జాలపు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పీ వై ఎల్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ కార్మికులకు సన్మానం

**నేషనల్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 08**

యాదాద్రి భువనగిరి జిల్లా అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం ను పురస్కరించుకొని పోచంపల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో నారాయణగిరి రోడ్డు లో మోడల్ స్కూల్ పనిచేస్తున్న మహిళా కార్మికులను వారి రోజువారీ శ్రమను గౌరవిస్తూ ప్రగతిశీల యువజన సంఘం(పీ వై ఎల్)ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పీ వై ఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ మాట్లాడుతూ,ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ముఖ్యంగా మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న మహిళా కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని, వారితో రోజుకు 12 గంటల గొడ్డు చాకిరీ చేయిస్తూ,పనిభారం పెంచుతూ శ్రమ దోపిడీకి గురిచేస్తున్నాయని విమర్శించారు.సంవత్సరాల కొద్దీ అతి తక్కువ జీతంతో మోడల్ స్కూల్ లో ఉన్న పిల్లలకు సమయానికి వండిపెడుతూ, వారిబాగోగులు చూస్తూ తమ స్వంత పిల్లలకంటే ఎక్కువగా చూసుకుంటున్న మోడల్ స్కూల్ కాంట్రాక్ట్ వర్కర్ ల పట్ల ప్రభుత్వాలు ఇంత చిన్న చూపుగా ఉండడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.పెరుగుతున్న ధరల కనుగుణంగా కనిసవేతనం 26 వేలు ఇవ్వాలని,పర్మనెంట్ చేయాలని,అన్ని రకాల చట్టబద్ధ హక్కులు కల్పించాలని పాలకులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోతగల్ల నర్సింహులు,పి.బాలయ్య,చింతల లావణ్య,డబ్బీకార్ రమాదేవి, వట్టిపెల్లి బాలమణి, సోమవారం లావణ్య, ధరావత్ లావణ్య,భూక్య వైశాలి,గవ్వల మాధురి, ముద్దంగుల లావణ్య,మన్నే సరోజ,భోగ్యా కళ్యాణ్, కేతావత్ శిరీష,బానోత్ రాజేశ్వరి,కొన్నింటి వర్షిత తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో సగం సీట్లతోనే సాధికారత!!

**నేషనల్ వాయిస్ వరంపర్తి జిల్లా ప్రతినిధి**

చట్టసభల్లో సగం సీట్లు రిజర్వేషన్ తో మహిళా సాధికారత హక్కుల సాధన సాధ్యమని డబ్ల్యూ జిల్లా గౌరవాధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కళావతమ్మ , జిల్లా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ కృష్ణవేణి, పట్టణ కన్వీన జయమ్మ ఆర్డీఎస్ స్వచ్ఛంద సంస్థ బాధ్యురాలు చిన్నమ్మ థామస్అన్నారు. వనపర్తి సిపిఐ ఆఫీసులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళావతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహిళా నేతలు, ప్రభుత్వ టీచర్లు, అంగన్వాడి టీచర్లను శాలువాలతో సత్కరించారు. ఆకాశంలో సగం భూమిలో సగం అని పాలకులు చెబుతున్నారని, అధికారంలో సగం కోసం మాత్రం చట్టాలు చేయటం లేదన్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన అమలు చేయటం లేదన్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. బాలికలు మహిళలు నిత్యం ఎక్కడ ఒకచోట అత్యాచారాలు హత్యకు గురవుతున్నారు. చిన్నపిల్లలపై అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. శిక్షలు సరిగా పడకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయన్నారు. కఠిన చట్టాలను తేవాలన్నారు. చట్టసభల్లో సగం సీట్ ఇస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. సమాజంలో స్త్రీ పాత్ర కీలకమైంది అన్నారు. స్త్రీ శక్తి స్వరూపిణి అని చెబుతున్న న్యాయం చేయటం లేదన్నారు. స్త్రీకి స్త్రీయే శత్రువుగా మారుతుందని అవిద్యనే కారణమన్నారు. వరకట్న దురాచారం, వరకట్న దురాచార హత్యలకు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. మహిళల వివక్ష తొలగాలు ఉన్నారు. జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, పట్టణ కన్వీనర్ జయమ్మ, టీచర్లు భాగ్య, శాంతాబాయి, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు. పలువురు పాటలు పాడిన కొందరు కవితలు వినిపించారు. కేతేపల్లి పంచాయతీ వార్డు మెంబర్లు లక్ష్మి, కురుమమ్మ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, పానగల్ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, మాజీ కార్యదర్శి శివకుమార్, ఏఐపిఎస్ఓజిల్లా కన్వీనర్ శివ, వంశీ, రమణ, నరసింహ శెట్టి చిన్నమ్మథామసై పాల్గొన్నారు




# నంది హిల్స్ డెవలప్మెంట్ నూతన కమిటీ ఏర్పాటు!!

**కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే!!**

**నేషనల్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి పట్టణం 30 వ వార్డు నంది హిల్స్ డెవలప్మెంట్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా వి సుధాకర్ రెడ్డి గౌరవ అధ్యక్షులుగా నరసింహ ఉపాధ్యక్షులుగా తిరుపతి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఆస్కాని చంద్రశేఖర్ కార్యదర్శులుగా రంగారెడ్డి, జ్యోతి, మన్నె ప్రతాపరెడ్డి కోశాధికారిగా గోకం నాగరాజు సాంస్కృతిక కార్యదర్శిగా ఆకుల కృష్ణయ్య గౌరవ సలహాదారులుగా డాక్టర్ వీరయ్య, డాక్టర్ పి జగదీష్, ఎం శ్రీనివాస్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు ఈ సందర్భంగా నంది హిల్స్లో ఎమ్మెల్యే నివాసంలో కమిటీ సభ్యులకు శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు



# ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యం!!

**భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు శ్రీకారం!! మణిగిళ్ళ కాంగ్రెస్ పార్టీ నాయకులు!!**

**సర్పంచ్ కాంటెస్టెంట్ అభ్యర్థి శివ యాదవ్ మణిగిళ్ళ గ్రామం పెద్దమందడి మండలం**

**నేషనల్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం చేపట్టిన పేదింటి కళ నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణానికి నేడు మణిగిళ్ళ గ్రామంలో లబ్ధిదారులు వడ్డే చిట్టెమ్మ భర్త వెంకన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికై మనగిల్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేసి, ముగ్గుపోసి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. పేదింటి వారికీ ఇండ్లు మంజురు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనికి లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇంట్లో ఉన్న వడదెబ్బ తో ముప్పు

**ఎండలు 38-46 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి**

**వడదెబ్బ తగిలిన వారు చల్లని పానీయాలు తాగకూడదు,**

**ఇంట్లో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు,**

**చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి**

**చిన్నంబావి మండలం నేషనల్ వాయిస్**

చిన్నంబావి మండల కేంద్రంలోని మండల ప్రజలను ఉద్దేశించి చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు పెరుగుతున్నాయి. ఉష్ణోగ్రతలు ఇప్పటికే 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఎండల భయంతో ప్రజలు బయట అడుగు పెట్టడానికి భయపడుతున్నారు. దీని కారణంగా చాలా మంది ఇళ్లకే పరిమితమయ్యారు. అయితే, ఇంట్లో ఉన్నప్పటికీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండతో పాటు, వేడిగాలులు కూడా పెరిగాయి. దీని కారణంగా, గది ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఇంటి లోపల ఉన్నవారు కూడా వడదెబ్బకు గురవుతున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిపై వేడిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుంది. అందుకే ఇంట్లో ఉన్నప్పుడు కూడా సరైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఎండ కారణంగా గది ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. సాధారణంగా, గది ఉష్ణోగ్రతలు 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండాలి. కానీ ప్రస్తుతం, గది ఉష్ణోగ్రతలు 36 నుండి 46 డిగ్రీల వరకు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీని కారణంగా, గది వేడెక్కుతుంది మరియు ఆ ప్రభావం శరీరంపై కనిపిస్తుంది. శరీరాన్ని చల్లబరచడానికి, శరీరంలోని నీరు విడుదల అవుతుంది. దీనివల్ల డీహైడ్రేషన్ మరియు వడదెబ్బ వస్తుంది. బయటకు వెళ్ళినప్పుడు ఇండోర్ హీట్ స్ట్రోక్ ఎంత ప్రమాదకరమో వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇరుకైన గదులలో కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచవద్దు. మీరు వాటిని మూసివేసి ఉంచితే ఉష్ణోగ్రత పెరుగుతుంది. కిటికీలు మరియు తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉండాలి. వేడి గాలి లోపలికి రాకుండా తడి కర్టెన్లు వేయాలి. గది ఉష్ణోగ్రత పెరిగితే, దానిని చల్లబరచడానికి ఫ్యాన్లు, ఏసీలు మరియు కూలర్లు ఆన్ చేయాలి. గది ఉష్ణోగ్రత 25 మరియు 30 డిగ్రీల మధ్య ఉండాలి. పిల్లలు, వృద్ధులు మరియు మహిళలు ముఖ్యంగా ఇండోర్ హీట్ స్ట్రోక్కు గురవుతారు. ప్రతి అరగంటకు నీరు



త్రాగాలి. డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తీసుకోకూడదని సూచించబడింది. తీవ్రమైన ఎండలో తీసుకోవలసిన జాగ్రత్తలు, గది ఉష్ణోగ్రత 26 మరియు 28 డిగ్రీల మధ్య ఉండేలా చూసుకోండి. ప్రతి అరగంటకు నీరు త్రాగాలి. రోజుకు కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కాటన్ దుస్తులు ధరించాలి. కిటికీలు మరియు తలుపులు తెరిచి ఉంచాలి. నేరుగా వేడి గాలి లోపలికి రాకుండా కర్టెన్లు కట్టాలి. అవసరమైతే, చల్లని గాలి కోసం తడి కర్టెన్లు, థర్మోకోల్ మరియు షీట్లను కిటికీలకు కట్టాలి. వృద్ధులు ఎక్కువగా మజ్జిగ మరియు నిమ్మరసం తీసుకోవాలి. వడదెబ్బకు గురైన పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా పండ్ల రసాలు తీసుకోవాలి. వడదెబ్బకు కూల్ డ్రింక్స్ అస్సలు తాగవద్దు. వీలైనంత వరకు కారంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. మీరు వడదెబ్బకు గురైతే, మీ శరీరాన్ని తడి గుడ్డతో తుడవండి. మీ ఇంటిని చల్లగా ఉంచండి. వేసవిలో శరీర ఉష్ణోగ్రత 99 డిగ్రీల ఫారెన్హీట్ దాటితే, చెమట రూపంలో నీరు పోతుంది. దీనివల్ల వ్యక్తి డీహైడ్రేషన్కు గురయ్యే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు, వడదెబ్బకు గురైన వ్యక్తి కోమాలోకి కూడా వెళ్ళవచ్చు. మీ ఇంటిని వీలైనంత చల్లగా ఉంచండి. ప్రతిరోజూ కనీసం 4 నుండి 6 లీటర్ల నీరు త్రాగాలి. డీహైడ్రేషన్తో బాధపడుతున్న వ్యక్తులు శీతల పానీయాలను తినకుండా ఉండాలి మరియు నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు మరియు ాా వంటి ఎనర్జీ డ్రింక్స్ తీసుకోవడం ద్వారా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మా చిన్నారెడ్డి ప్రజలను కోరారు.

# అమ్మాయి పల్లి గ్రామ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**అమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ మధగౌని కవిత ప్రభంజన్ గౌడ్**

**చిన్నంబావి మండలం నేషనల్ వాయిస్**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి స్వయం సమృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ నల్లమల్ల టైగర్ రేవంత్ రెడ్డి ఒక సంకల్ప దీక్షతో సాధికారత దిశగా ముందుకు సాగుతున్నారని గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజనం గౌడ్ ఈ సందర్భంగా అభివర్ణించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అత్యంత వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, అభివృద్ధి సాధించాలని గ్రామ సర్పంచ్ కవిత ప్రభంజన్ గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళలకు, చిన్నంబావి మండల మహిళలకు, అమ్మాయి పల్లి గ్రామ మహిళలకు అమ్మాయి పల్లి గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజనం గౌడ్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# క్రీడాకారుల ప్రతిభకు వేదికైన పీఎం శ్రీ క్రీడా పోటీలు

**సుల్తానాబాద్, మార్చి-08 నేషనల్ వాయిస్**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా స్థాయి పీఎం శ్రీ బాల బాలికల క్రీడా పోటీలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా ఏఎంఓ డాక్టర్ పి.ఎం. షేక్, జిల్లా డీవైఎస్ఓ అక్కపాక సురేష్, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ హాజరై క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పదమూడు పాఠశాలల నుంచి వచ్చిన బాల బాలికలు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ వంటి విభాగాల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడంతో క్రీడా మైదానం సందడిగా మారింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు అతిథులు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పేట ఉపాధ్యక్షురాలు శోభారాణి, జిల్లా పేట అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల సురేందర్, దాసరి రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..






# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం

**- నాలుగు మండలాల్లో దరఖాస్తులు స్వీకరించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క**

**జన్నారం 8 మార్చి (నేషనల్ వాయిస్)**

ఆసిఫాబాద్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుల నియామకం మరియు మండల కమిటీల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం పలు మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఇటీవల ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ లతో జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో తీసుకున్న నిర్ణయాల మేరకు మార్చి 13వ తేదీలోపు మండల అధ్యక్షుల నియామకం పూర్తి చేయాలని, మార్చి 23వ తేదీలోపు మండల కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఆదివారం కెరమెరి, జైనూర్, సిర్పూర్-యు, లింగాపూర్ మండల కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ తో కలిసి మండల అధ్యక్ష పదవికి ఆసక్తి ఉన్న ఆశావహుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేసే వారికి అవకాశం కల్పిస్తామని ఆమె తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# పదవి బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సుల్తానాబాద్ మార్చి-08 నేషనల్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సమక్షంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ గా బిరుదు రాధాకృష్ణ పదవి బాధ్యతలను స్వీకరించారు. తదుపరి నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ముందుగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ వేదపండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్,మార్కెట్ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత వార్డు కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికుమార్, ఊట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరి శెట్టి,శ్రావణి రాకేష్,సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, మున్సిపల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..









# రుద్రంగి లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్


## ప్రభుత్వం పథకంతో సొంతింటి కల సహకారం

## లబ్ధికారులకు నూతన వస్త్రాల పంపిణీ

**నేషనల్ వాయిస్ రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్ గండి నారాయణ, మార్కెట్ చైర్మన్ చెలుకల తిరుపతి,గడ్డం శ్రీనివాస్,తర్రె మనోహర్,తర్రె లింగం,ఎర్రం అరవింద్, పాల్గొన్నారు....





# న్యాయం కోసం పోరాడితే కుట్రపూరిత కేసులు తగవు

**వెల్గటూర్ మార్చి08 (నేషనల్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామం లో గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో జక్కుల శేఖర్ యాదవ్ సతీమణి జక్కుల మమత ఎలక్షన్ లో పోటీ చేసిన సందర్భంగా అక్కడి ప్రతిపక్షం వారు వీరిపై అక్రమ కేసులు పెట్టించి 42 రోజులు జైలు శిక్ష అనుభవించే విధంగా చేశారు.అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పలుమారు మల్లేష్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడితే కుట్రపురిత కేసులు తాగావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్ యాదవ్, ఏరవేణి లక్ష్మణ్ యాదవ్,మేకల సంతోష్ కుమార్ యాదవ్,గోపిన వేణి గంగాచలం యాదవ్, తిరుపతి యాదవ్ యాదవ సంఘం నాయకులు కలిసి శేఖర్ కు మనో ధైర్యంగా ఉండాలని పరమశించారు.



# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**వెల్గటూరు మార్చి08 (నేషనల్ వాయిస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామములో స్థానిక సర్పంచి బిళ్ళకురి తిరుపతి ఆధ్వర్యంలో డ్రైనేజీ క్లినింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ అల్లం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పుదారి ప్రాసద్, వార్డ్ సభ్యులు పారిశుద్ధ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీ రాగా ప్లే హై స్కూల్ లో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు

## 52 వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బానోత్ కళావతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనల్ వాయిస్ ప్రతినిధి 08.**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధి మేదర్ బస్తి శ్రీ రాగ ప్లే స్కూల్లో ఈ కార్యక్రమానికి 52వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి బానోత్ కళావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ బానోత్ కళావతి ని స్కూల్ డైరెక్టర్ మల్లారపు కవిత పుష్పగుచ్ఛం మరియు శాలువాతో ఘనంగా సన్మానించి, సారీని గిఫ్ట్గా అందజేశారు. అనంతరం డైరెక్టర్ మల్లారపు కవిత ని కార్పొరేటర్ బానోత్ కళావతి మరియు ధన్‌రాజ్ దంపతులు ఘనంగా సన్మానించారు.అనంతరం మహిళా ఉపాధ్యాయులు మరియు మహిళా పేరెంట్స్ కోసం "సరదా సరదాగా అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు సరదా గేమ్స్ మరియు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించి అందరినీ ఆనందపరిచారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి మహిళకు చీరలు, కుంకుమ భరణి, పువ్వులు మరియు స్వీట్లు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, సర్వేశ్వరరావు, రాజ్‌కుమార్,కీర్తి,పుష్పలత, అనుష, శ్రావణి, అన్నపూర్ణ, భువన, సుష్మా, కవిత, రేష్మా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.శ్రీ రాగా ప్లే హై స్కూల్ కొత్తగూడెం







# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

## జిల్లా మాజీ శిశు సంక్షేమ శాఖ

## మహిళా అభివృద్ధి చైర్మన్ కేశిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి

**చిన్నంబావి మండలం నేషనల్ వాయిస్**

కొత్తకోట మండలం మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ఆధ్వర్యములో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మౌనిక మల్లేష్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా పరిషత్ మాజీ శిశు సంక్షేమ శాఖ మహిళా అభివృధి చైర్మన్ మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి హజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో వివిద మండలాల మహిళా మణులు హాజరైనారు. ఈ శుభ సందర్భంగా మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ సవృదయ సేవ సమితి అనే స్వచంద సంస్థ ను మహిళా దినోత్సవ సంబరాల సందర్భముగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మౌనిక మల్లేష్ మాట్లాడుతూ తన వంతు కర్తవ్యంగా అనాథలకు నిరుపేదలకు తన స్వచంద సంస్థ ద్వారా సేవ కార్యక్రమాలు చేపట్టాలని అనుకున్నామని అందుకు అందరి ఆశీర్వాదాలు ఉండాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా మౌనిక మల్లేష్ గారిని చిన్నంబావి మండలం మాజీ జడ్పీటీసీ వెంకట్రవమ్మ చిన్నారెడ్డి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భము గా మాజీ ఎంపీపీ మరియు చిన్నంబావి మండల జడ్పీటీసీ మాట్లాడుతూ మహిళా దినోత్సవ సందర్భముగా మహిళా మణులకంత శు భాకాంక్షలు తెలుపుతూ సృష్టిలో శ్రీ లేనిది జీవము లేదని భూదేవి, సరస్వతి దేవి, లక్ష్మీదేవి, జాన్సీ లక్ష్మీబావి, సరోజని దేవి, ఎంతో మంది మహిళలు చరిత్రలో ఆదర్శంగా మనకు నిలిచారని నేటి సమాజములో మహిళల అభివృధి, చైతన్యం అభివృద్ధి చెందడం సంతోషకరమని అన్నిరంగాలలో మహిళలు ముందజలో ఉన్నారని వనపర్తి జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి మన జిల్లా కలెక్టర్ లు, ఎస్పీ లు మహిళలే సమర్ధ వంతముగా చక్కటి పరిపాలన బాధ్యతలు నిర్వహించారని మహిళలు దేశంలో అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా అన్నారు. కొత్తకోట మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ఆహ్వానాన్ని మన్నించి కొత్తకోట (పిఆర్బి) ఫంక్షన్ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో చిన్నంబావి మండల మాజీ జడ్పిటిసి గారిని ఘనంగా సన్మానించడం జరిగినది.





# సూరారం గ్రామంలో పరిశుభ్రతలతో మహిళల పాత్ర కీలకం

**నేషనల్ వాయిస్ చిన్న శంకరంపేట మార్చి 8 ఆదివారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో "ప్రజా పాలన "ప్రగతి ప్రణాళికలో భాగంగా సూరారంలో సర్పంచ్ చిలుక నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు గ్రామపంచాయతీ వద్ద నిర్వహించారు .నాగరాజు మాట్లాడుతూ మహిళ సమైక్య సంఘాల సభ్యులతో మాట్లాడుతూ.. "ప్రతి ఇంట్లో తడి పొడి" చెత్తను విడివిడిగా సేకరించి పంచాయతీ ట్రాక్టర్కు అందించాలని సూచించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో మహిళల పాత్ర కీలకమని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాంపల్లి , వివో ఏ నాగరాజు ,మహిళలు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సహాయం

## ఉదారత చాటుకున్న మెరుగు నరేష్ గౌడ్

**వెల్గటూర్ మార్చి08 (నేషనల్ వాయిస్)**

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సహాయం అందించి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు మెరుగు నరేష్ గౌడ్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ బండమీది కవిత గోపి ల చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన పుట్టపాక రజిత వివాహానికి భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మెన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెరుగు నరేష్ గౌడ్ 50 కిలోల బియ్యం, అదేవిధంగా బండారి రాజేందర్, బండారి గంగాధర్, బండారి శ్రీనివాస్, బండారి చంద్రమౌళి, పల్లెర్ల భూమయ్య లు తనవంతు సహాయ సహకారాలు చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవే తన లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ ఎనగందుల నరేష్, ఎర్రోళ్ల దీపక్, అంబరీష్, వనపర్తి గిరి, గుమ్మాల వెంకటేష్, పుట్టపాక తిరుపతి పుట్టపాక జయంత్ ,రంగు మారతి మూగల సతీష్, కస్తూరి మల్లేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# గర్భాశయ క్యాన్సర్ నిర్మూలనకు హెచ్‌పివి టీకా ఒక వరం

బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితం

అవగాహనతోనే ప్రాణాంతక వ్యాధులను జయించవచ్చు

మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలి

ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలి

క్యాన్సర్ రహిత జిల్లాగా మార్చేందుకు యంత్రాంగం కృషి చేయాలి

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనల్ వాయిస్ ప్రతినిధి 08.**

కొత్తగూడెం బాలికల ఆరోగ్య సంరక్షణతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బాలికలను గర్భాశయ కంఠ క్యాన్సర్ నుండి రక్షించేందుకు ప్రభుత్వం చేపట్టిన హెచ్‌పివి (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన అవగాహనా సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే నివారించేందుకు ఈ టీకా ఎంతో దోహదపడుతుందని, దీనిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన బాలికలందరికీ ఈ టీకా అందేలా వైద్య ఆరోగ్య శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మూఢనమ్మకాలను వీడి శాస్త్రీయ పద్ధతుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, మహిళల సంక్షేమం కోసం యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధామోహన్ తదితరులు పాల్గొన్నారు.




## కోయగూడెం పంచాయతీలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**బయ్యారం,నేషనల్ వాయిస్ ,మార్చి 8.**

బయ్యారం మండలం కోయగూడెం గ్రామ పంచాయతీలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ బోనోత్ లింగా నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూర్నపాక రామారావు ఇల్లు కరెంట్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అవుతుంటే సూర్నపాక రమణ మంటలు ఆర్పడంలో ధైర్యసాహసాలు ప్రదర్శించి మంటలు అదుపు చేశారు.ఈ సందర్భంగా సూర్నపాక రమణను అభినందిస్తూ సర్పంచ్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, గ్రామాభివృద్ధికి కూడా ప్రధాన బలం అని అన్నారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొంది రాంబాబు,పంచాయతీ సెక్రటరీ భూక్యా వెంకన్న,వార్డు సభ్యులు,గ్రామస్తులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనల్ వాయిస్,మార్చి 8.**

బయ్యారం పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి మహిళా పోలీస్ సిబ్బంది రజినీ,కనక,వనిత,శ్రీలత,రాజేశ్వరిలను ఘనంగా సత్కరించారు.వారి అంకితభావానికి,ధైర్యసాహసాలకు ప్రశంసలు కురిపించారు.కేక్ కటింగ్ అనంతరం మహిళా సిబ్బందికి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ, సమాజంలో శాంతి,భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు.ఇంటి,ఉద్యోగ బాధ్యతలను, సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని ఎస్ఐ తిరుపతి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబుభి,హెడ్ కానిస్టేబుల్ పాపారావు,ఖాజా మొయినుద్దీన్,రమేష్,సురేష్,శ్రీధర్, జీవన్ రెడ్డి, సుబ్రమణ్యం,రాము, మధుసూదన్ రెడ్డి,శ్రీధర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే







**సుల్తానాబాద్ మార్చి-08 నేషనల్ వాయిస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఏడవ వార్డులో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి మహిళా సోదరిమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, అనంతరం సుల్తానాబాద్ పట్టణంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, వార్డు కౌన్సిలర్లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజ మల్లయ్య, కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, బాకం సాయికుమార్, ఊట్ల వరప్రదీప్ చింతల రాజు, టికే ప్రభాకర్, కల్వల శంకరమ్మ, అమిరి శెట్టి,శ్రావణి రాకేష్,సిద్ధ తిరుపతి, గాదాసు మంజుల రవీందర్, మహిళా సోదరిమణులు తదితరులు పాల్గొన్నారు..

## స్నేహితురాలి పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన పదవ తరగతి మిత్రులు

**వెల్గటూర్ మార్చి08(నేషనల్ వాయిస్)**

పేదరికం ఆమె పెళ్లికి అడ్డంకి కాకూడదని భావించిన ఆ మిత్రులు, తామంతా ఉన్నామంటూ భరోసానిచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పుట్టపాక రజిత వివాహానికి ఆమె పదవ తరగతి స్నేహితులు ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచారు.వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పుట్టపాక రజిత నిరుపేద కుటుంబానికి చెందిన యువతి.తల్లిదండ్రులను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆమె వివాహం నిశ్చయమవడంతో,విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు స్పందించారు.వార్డు సభ్యులు నక్క సురేశ్ ఆధ్వర్యంలో 2005-06 పదవ తరగతి బ్యాచ్ మిత్రులంతా కలిసి రూ.16,000 నగదును పోగు చేశారు.ఈ మొత్తాన్ని వివాహ వేదిక వద్ద రజితకు అందజేసి, తమ స్నేహితురాలి కొత్త జీవితానికి చిన్నపాటి వెన్నుదన్నుగా నిలిచారు. “చదువుకునే రోజుల్లో కలిసున్న స్నేహితురాలు కష్టాల్లో ఉందని తెలిసి, మా వంతుగా ఈ చిన్న సాయం చేశాం.ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని“ వార్డు సభ్యులు నక్క సురేష్ తెలిపారు.చదువు పూర్తై దశాబ్దాలు గడిచినా, కష్టకాలంలో స్నేహితురాలిని ఆదుకున్న ఈ బ్యాచ్ సభ్యులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు వేముల పరమేశ్,మూగల సంతోష్,అరెల్లి స్వామి, బోరే చందు,పోతు నాగరాజు,మెరుగు నరేశ్,కాల్వ శిరీష్,మమత,కవిత,సుమలత, సరోజన,వాణి పదవ తరగతి మిత్రులు పాల్గొన్నారు.



## ఘనంగా భూక్యా రవి నాయక్ జన్మదిన వేడుకలు

**బయ్యారం,నేషనల్ వాయిస్,మార్చి 8.**

బయ్యారం మండల కేంద్రానికి చెందిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవి నాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకల్లో బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూక్యా రవి నాయక్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి మాట్లాడుతూ రవి నాయక్ రాబోయే రోజుల్లో బయ్యారం మండల కేంద్రాన్ని నియోజకవర్గ కేంద్రంగా చెయ్యడమే లక్ష్యంగా పనిచెయ్యాలని,సేవాలాల్ సేన ఆధ్వర్యంలో లంబాడ జాతి అభ్యున్నతికి విశేష సేవలందించాలని కొనియాడారు.అలాగే మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనసారా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఆంగోతు శ్రీకాంత్ నాయక్,వల్లేపల్లి కపిల్,కొమిరి వెంకన్న,నరేష్ నాయక్,అజ్మీర శ్రీకాంత్ నాయక్,ఎస్.కె మౌలానా,జాటోతు రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**బయ్యారం,నేషనల్ వాయిస్,మార్చి 8.**

బయ్యారం పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.గార్ల బయ్యారం సీఐ రవీందర్,ఎస్ఐ తిరుపతి మహిళా పోలీస్ సిబ్బంది రజినీ,కనక,వనిత,శ్రీలత,రాజేశ్వరిలను ఘనంగా సత్కరించారు.వారి అంకితభావానికి,ధైర్యసాహసాలకు ప్రశంసలు కురిపించారు.కేక్ కటింగ్ అనంతరం మహిళా సిబ్బందికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మహిళా పోలీసులు పోలీస్ శాఖలో కీలక భూమిక పోషిస్తూ,సమాజంలో శాంతి,భద్రత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ఇంటి,ఉద్యోగ బాధ్యతలను,సమర్థవంతంగా నిర్వహిస్తూ సమాజానికి గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారని ఎస్ఐ తిరుపతి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మైబుభి,హెడ్ కానిస్టేబుల్ పాపారావు,ఖాజా మొయినుద్దీన్,రమేష్,సురేష్,శ్రీధర్, జీవన్ రెడ్డి,సుబ్రమణ్యం,రాము, మధుసూదన్ రెడ్డి,శ్రీధర్,కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## కెపిహెచ్‌బి ఫంక్షన్ హాల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కూకట్పల్లి మార్చి 08 నేషనల్ వాయిస్ ప్రతినిధి**

టీపీసీసీ ఉపాధ్యక్షులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం హౌసింగ్ బోర్డు ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి సునీతా మహేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి మహిళ ఎవరికి దేనికోసం భయపడాల్సిన అవసరం లేదని అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోవాలని పిలుపునిచ్చారు. బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకంలో మహిళలకే పెద్ద పీట వేస్తుంది అన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంతో సీఎం పనిచేస్తున్నారన్నారు. ప్రతి మహిళ వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ఆహుతులను విశేషంగా ఆలోచించాయి. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ చూపిన పలువురు మహిళలను శాలువాలతో మెమెంటోలతో సత్కరించారు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం సీనియర్ నాయకుడు గాలి బాలాజీ ,మేడ్చల్ జిల్లా మహిళా పార్టీ అధ్యక్షురాలు లక్ష్మి ,ఎఎంసి చైర్మన్ పుస్పరెడ్డి మరియు పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మరియు పార్టీ నాయకులు నాయకురాలు బ్లాక్ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.





# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో హెచ్‌పీవీ సింగిల్ డోస్ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం మహిళా దినోత్సవ వేడుకలు






**పెద్దపల్లి జిల్లా, మార్చి 8 (నేషనల్ వాయిస్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) నివారణ కోసం ఉపయోగించే హెచ్‌పీవీ సింగిల్ డోస్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణరావు ప్రారంభించి, మొదటగా సంజన అనే బాలికకు డాక్టర్ల బృందంతో కలిసి వ్యాక్సిన్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హ్యూ) కారణంగా గర్భాశయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉండటంతో, దాన్ని నివారించేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. బాలికలు తమ గుర్తింపు పత్రంతో పాటు తల్లిదండ్రుల్లో ఒకరిని తీసుకుని వచ్చితే, వారి సమ్మతితో ప్రభుత్వ వైద్యులు వ్యాక్సిన్ అందజేస్తారని వివరించారు. ఈ వ్యాక్సిన్ మూడు నెలల పాటు పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, మహిళల ఆరోగ్య పరిరక్షణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆసుపత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు విస్తరించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. మరో ఎనిమిది నెలల్లో కొత్త భవనం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను

## కొత్తగూడెం నియోజకవర్గం కోనేరు చిన్ని ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనల్ వాయిస్ 08.**

లక్ష్మీదేవి పల్లి మండలం లో శ్రీనగర్ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోనేరు సతయ్యనారాయణ(చిన్ని) ఆధ్వర్యంలో సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి.సర్పంచ్ బానోతు రాణి,మాజీ శ్రీనగర్ ఎంపీటీసీ కొల్లు పద్మ,లక్ష్మీదేవిపల్లి ఎంపీటీసీ తేజావత్ భద్రమ్మ,అంగన్వాడి టీచర్లు పుష్ప,అంజలి, విజయశ్రీ,అశ్విని, అంజమ్మ,విజయలక్ష్మి,చిన్న దేవి,శ్రీలత,పుష్పలతామని,గంగ ఆడబిడ్డలను గౌరవించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారుఅనంతరం కోనేరు చిన్ని మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని విద్యా ఉపాధి రాజకీయాలు సామాజిక సేవ వంటి అన్ని రంగాల్లో మహిళలు తన ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని మహిళల సాధికారత సమాజ అభివృద్ధికి పునాది అని మహిళలు ధైర్యంగా తమ లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని అమ్మగా అక్కగా చెల్లిగా బిడ్డగా ప్రతి ఒక్క పాత్రలో నిమగ్నమై ఆ పాత్రకు తగ్గట్టుగా నడుచుకుంటూ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తెచ్చే విధంగా ఉన్నారని వారిని చూస్తే చాలా గర్వంగా ఉంటుందని మరొక్కసారి తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లు రావి రాంబాబు,హరిహర యాదవ్, కొండలరావు,బావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు



## బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం!!

**నేషనల్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను మరియు మున్సిపల్ ఎలక్షన్లో పోటీ చేసిన మహిళ అభ్యర్థులను సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ మహిళలు అని రంగాలలో ముందున్నారని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల వల్ల నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మోడీ బేటి పడావో బేటి బచావో యోజన ముద్ర లోన్స్, డ్రోన్ దీదీ మరియు 14 సంవత్సరాల బాలికల కోసం సర్వేకల్ క్యాన్సర్ నివారణ నిమిత్తం ఉచిత టీకాలను దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తూ మహిళల ఆరోగ్య అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చారని నారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళా మణులను ఘనంగా సన్మానించడం జరిగింది ఆర్డీఎస్ సంస్థ ద్వారా గ్రామీణప్రాంతాల్లో సేవలందిస్తున్న చిన్నమ్మ తామస్ , సఖి కేంద్రం శ్రీలక్ష్మి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సుకన్య, , రిటైర్డ్ ఉపాధ్యాయురాలు సునీతా రాణి, డెంటల్ డాక్టర్ శ్వేత, లీగల్ సెల్ ద్వారా సేవలందిస్తున్న విజయలక్ష్మి, సన్మానించడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ గౌడ్, పెద్దిరాజు వారణాసి కల్పన రాష్ట్ర నాయకులు కేతూరి బుడ్డన్న జిల్లా కోశాధికారి కుమారస్వామి మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు అలివేలమ్మ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి పద్మమ్మ మాజీ ఉపాధ్యక్షురాలు సుమిత్రమ్మ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కవిత, తాజా మున్సిపల్ ఎన్నికల్లో కంటెస్టెంట్ అభ్యర్థులు శ్రీమతి సత్య తిరుపతి యాదవ్ శ్రీమతి దంతాజు కాంచన శ్రీమతి చిన్నమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు



## వ్యాయామ మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**సుల్తానాబాద్, మార్చి-08 నేషనల్ వాయిస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయ మహిళలను ఘనంగా సన్మానించారు.సుల్తానాబాద్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా వ్యాయామ ఉపాధ్యాయ మహిళలకు శాలువాలు కప్పి సన్మానించి వారి సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో వ్యాయామ ఉపాధ్యాయ మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అందించడంలో వారు చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, మహిళా దినోత్సవం మహిళల సాధనలను గుర్తుచేసుకునే ప్రత్యేకమైన రోజు అని అన్నారు. మహిళలు మరింత ధైర్యంగా ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎమ్ఓ డా, పీఎం షేక్, డి వై ఎస్ ఓ అక్కపాక సురేష్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్,వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడా సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు..




## శక్తి అభియాన్ ఇందిరా ఫెల్లోషిప్ఆధ్వర్యంలోమహిళా ఘనంగా దినోత్సవం

- మహిళలు సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలి

- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**జన్నారం ఎనిమిది మార్చి (నేషనల్ వాయిస్ )**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి అభియాన్ ఆధ్వర్యంలో ఇందిరా ఫెల్లోషిప్ కార్యక్రమం కెరమెరి మండలం కేస్లగూడ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ మహిళలు సామాజిక, రాజకీయ రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల నాయకత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రారంభించిన "శక్తి అభియాన్-ఇందిరా ఫెల్లోషిప్" కార్యక్రమం దేశవ్యాప్తంగా కొనసాగుతోందని తెలిపారు. ఇందిరా ఫెల్లోషిప్ ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా ఉన్న సుగుణక్క మహిళలకు మార్గదర్శక సూచనలు చేశారు.ఈ కార్యక్రమం ఇందిరా ఫెల్లోషిప్ జిల్లా కోఆర్డినేటర్ కోవ ఇందిరా ఆధ్వర్యంలో జరిగింది.కార్యక్రమంలో మహిళలు, యువతులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## గ్రామభివృద్ధ్యే లక్ష్యంగా ఉపసర్పంచ్

**దండేపల్లి మార్చ్-08(నేషనల్ వాయిస్ )**

దండేపల్లి మండలం ముత్యంపేట గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద గల బోర్ కి ఉన్న మోటర్ చెడిపోవడం తో ఇబ్బంది గా మారిన తరుణం లో గత గ్రామసభలో సమస్య గురించి పిర్యాదు చేయగా నిధుల కొరత రీత్యా సమస్య పై వెంటనే స్పందించిన ఉపసర్పంచ్ ఎండి ఫయాజుద్దీన్ తన సొంత ఖర్చులతో కొత్త మోటర్ ఫిట్ చేయించి ప్రారంభించారు అనంతరం అయన మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్న ముందుండి పరిస్కారం కోసం పటుపడతనని తెలిపారు వారికి ఆలయ కమిటీ తరపున మరియు గ్రామప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



## ఇందుగులలో ఘనంగా ఇఫ్తార్ విందు

### మత సామరస్యానికి ప్రతీక

**మాడుగులపల్లి మార్చి 08 నేషనల్ వాయిస్**

నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల పరిధిలోని ఇందుగుల గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది.రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు విరమించి, గ్రామంలో మత సామరస్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రముఖులు షేక్ ఉస్మాన్, షేక్ హుస్సేన్,షేక్ పాషా, మునుగోటి యాదగిరి, దారమల్ల నాగరాజు, కట్ట రవీందర్ రెడ్డి,దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పండుగ సోదరభావానికి, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు.కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలని,అల్లాహ్ ఆశీస్సులు అందరికీ కలగాలని ఆకాంక్షించారు. సాయంత్రం ప్రార్థనల అనంతరం అందరూ కలిసి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ వేడుకను జయప్రదం చేశారు.



## నారిశక్తి రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ అవార్డు అందుకున్నా"మా ఊరి జాతర"మూవీ మేకప్ ఆర్టిస్ట్ సాయిభాను

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనల్ వాయిస్ ప్రతినిధి 08.**

తెలంగాణలోని ఖమ్మం జిల్లా పట్టణ కేంద్రంలోని భక్త రాందాస్ కళ క్షేత్రంలో ఆదివారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇట్టి కార్యక్రమంలో పలువురు ప్రముఖుల చేత కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ఫిల్మ్ మేకప్ డిజైనర్ సాయిభాను నారీశక్తి రాయల్ సక్సెస్ ఇంటర్నేషనల్ అవార్డు ను ఆమె అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "మా ఊరి జాతర"చిత్రంతో నాకు మంచి గుర్తింపు వచ్చిందని,నా కృషి పట్టుదల వల్లే పలు అవార్డులు మేధావి వర్గాల ద్వారా వస్తున్నాయ్ అని, ఏప్రిల్ నెలలో హైదరాబాద్ జాతీయ ప్రధాన కార్యాలయంలో పీవీసి న్యూస్ 200 మందిలో నా ప్రతిభను గుర్తించి నాకు అవార్డు ప్రకటించిన తెలంగాణ,ఆంధ్రప్రదేశ్"పీవీసి న్యూస్ దమ్మున్న ఛానల్"డిజిటల్ కేబుల్ న్యూస్ "సంస్థ ఛైర్మెన్ టైగర్ పురం సంతోష్ కుమార్ కి,నారిశక్తి రాయల్ సక్సెస్ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఆమె తెలిపారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం!!

**నేషనల్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి ఏర్పాటుచేసిన బి ఆర్ ఎస్ పార్టీ లో వివిధ హోదాలల్లో ఉన్న మహిళలను సన్మానించే ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమ నాయకురాలు నాగనమోని నాగమ్మను సన్మానిస్తున్న గంధం పరంజ్యోతి బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి వనపర్తి




# 9వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల సమ్మయ్యకు ఘన సన్మానం

**హుజూరాబాద్, మార్చి 08: నేషనల్ వాయిస్**

హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన ధమక్కపేట వాస్తవ్యులు ఇల్లందుల సమ్మయ్య వారి ఆప్త మిత్రులు ఆదివారం ఘనంగా సన్మానించారు.సమ్మయ్య కౌన్సిలర్ గా ఎన్నికై, వార్డు అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ.. మిత్రులు తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, మంచికట్ల విజయ్ కుమార్ మరియు తిప్పారపు భువనచందర్ ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మయ్య ప్రజలకు అందుబాటులో ఉంటూ, 9వ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రముఖులు మరియు నాయకులు పాల్గొన్నారు.




# మహిళా పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

### బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు హుజూరాబాద్ 23వ వార్డులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హుజూరాబాద్, మార్చి 08 నేషనల్ వాయిస్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హుజూరాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దుర్గ రాజు ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో నిరంతరం సేవలందిస్తున్న మహిళా పారిశుధ్య కార్మికులను గౌరవార్థం శాలువాలతో సన్మానించి, వారికి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతలో మహిళా కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎండనక, వాననక వారు అందిస్తున్న సేవలు సమాజానికి ఎంతో విలువైనవని తెలిపారు. వారి కష్టాన్ని గుర్తించి గౌరవించడం మన అందరి బాధ్యత అని, మహిళా కార్మికులకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.కౌన్సిలర్ లక్ష్మీ దుర్గ రాజు మాట్లాడుతూ.. ప్రతి ఇంట్లోనూ, సమాజంలోనూ మహిళల పాత్ర అద్భుతమని, ముఖ్యంగా పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో పడుతున్న శ్రమ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు నాయకులు తూర్పాటి శంకర్, నీలం రవీందర్, గంధం అనిల్, పురాణం శ్రీనివాస్, రాజశేఖర్, పర్థం విజయ్, సురేష్, మోతె మోహన్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అంటేనే ఇందిరమ్మ ఇళ్లు

## - పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నాం: వొడితల ప్రణవ్

### హుజూరాబాద్ నియోజకవర్గంలో పండుగలా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు

### త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

**హుజురాబాద్ మార్చి 08 నేషనల్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీ అంటేనే ఇందిరమ్మ ఇళ్లు అని, పేదవారి సొంతింటి కల నెరవేర్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాల పరిధిలోని కనుకుల గిద్ద, వావిలాల, సీతంపేట, భోగంపాడ్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు ప్రణవ్ గారికి పూలమాలలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. జీవితంలో ఇల్లు కట్టుకుంటామా లేదా అనే ఆందోళనలో ఉన్న మాకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయం పెద్ద భరోసా కల్పించింది" అని లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ నాయకులు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం గొప్పలు చెప్పారే తప్ప, పేదలకు ఒక్క ఇంటిని కూడా నిర్మించి ఇవ్వలేదని విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలోనే ఇచ్చిన మాట ప్రకారం ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించి, నేడు గృహ ప్రవేశాలు చేయిస్తుండటం గర్వకారణమన్నారు. రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేపడతామని స్పష్టం చేశారు.

**పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల మరియు టౌన్ అధ్యక్షులు, మహిళా విభాగం అధ్యక్షురాళ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మైనారిటీ విభాగం నాయకులు మరియు వార్డు అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు!!

### తెలంగాణలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ సంకల్పం

### మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

### సర్పంచ్ గండి నారాయణ

**నేషనల్ వాయిస్ రుద్రంగి**



తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి స్వయం సమృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ నల్లమల్ల టైగర్ రేవంత్ రెడ్డి ఒక సంకల్ప దీక్షతో సాధికారత దిశగా ముందుకు సాగుతున్నారని ఆయన ఈ సందర్భంగా అభివర్ణించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అత్యంత వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు సర్పంచ్ గాని నారాయణ అన్నారు.

# అక్రమాలపై వేటు: హుజూరాబాద్ ఏఎల్ఓ చందన సస్పెన్షన్

### విధి నిర్వహణలో నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనపై ఉన్నతాధికారుల కఠిన చర్యలు

### ప్రైవేట్ వ్యక్తులకు అధికారిక లాగిన్ ఐడిల అప్పగింతపై విచారణ

**హుజూరాబాద్, మార్చి 08 నేషనల్ వాయిస్**



విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ, అధికారిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హుజూరాబాద్ సహాయ కార్మిక అధికారి (ఏఎల్ఓ) చందనను సస్పెండ్ చేస్తూ వరంగల్ జోన్ జాయింట్ లేబర్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్మిక శాఖలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై అందిన ఫిర్యాదుల మేరకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన ఉన్నతాధికారులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు.

**ప్రధాన ఆరోపణలు ఇవే:**

కార్మిక శాఖలో ఫైళ్ల కదలిక కోసం ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరిగిందని, లంచం ఇస్తేనే పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలు వాస్తవమని విచారణలో తేలింది. ముఖ్యంగా ప్రభుత్వానికి సంబంధించిన గోప్యమైన లాగిన్ ఐడిలు, పాస్వర్డ్లను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, కార్యాలయ రహస్యాలను బయటపెట్టడంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మరికొన్ని కీలక అంశాలు:**

కార్యాలయానికి సక్రమంగా హాజరుకాకపోవడం మరియు హాజరు రిజిస్టర్లలో సంతకాలు చేయకపోవడం.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలకు సంబంధించిన క్లెయిమ్ ఫైళ్లను కావాలనే పెండింగ్‌లో ఉంచడం. ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై కార్మికుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడటం.ప్రభుత్వ కంప్యూటర్లు మరియు డేటాను అనధికారిక వ్యక్తులకు యాక్సెస్ ఇవ్వడం. విచారణ నివేదిక ఆధారంగా చర్యలు:ఈ అక్రమాలపై కరీంనగర్ డిప్యూటీ లేబర్ కమిషనర్ మరియు అసిస్టెంట్ లేబర్ కమిషనర్లు ప్రాథమిక విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగానే ఆమెపై సస్పెన్షన్ వేటు పడింది.

# వరల్డ్ అవార్డు గ్రహీతలకు ఘనసన్మానం

**దండేపల్లి మార్చ్-08(నేషనల్ వాయిస్ )**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణనికి చెందిన వెన్నెల, శ్రీ నిత్య రామాయణం లో ఇంటర్నషనల్ వండర్ బుక్ రికార్డ్ మరియు కూచిపూడి లో గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన వారికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్బంగా తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ౧=జూా ఆధ్వర్యంలో ఘన సన్మానం ఈ కార్యక్రమంలో కళామోహిని, ఎర్ర సువర్ణ, లింగయ్య,నర్సయ్య, డీస్పీ రవి కుమార్, ప్రభాకర్, డా గయ్య, హాజీముద్దీన్ పాల్గొన్నారు



# సోల్జర్కు గన్ను స్టూడెంట్కు పెన్ను

### పదవ తరగతి విద్యార్థులకు పెన్నుల పంపిణీ

### తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

**హుజూరాబాద్, మార్చి 08 నేషనల్ వాయిస్**

హుజూరాబాద్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పెన్నుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని పెద్ద పాపయ్యపల్లి, సిర్సపల్లి, జూపాక, రాంపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు ఈ పెన్నులను అందజేశారు.సోల్జర్కు గన్ను స్టూడెంట్కు పెన్ను అనే నినాదంతో, శ్రీ సురేష్ ఆత్మారామ్ మహరాజ్ గారి స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది జక్కుల శ్రీనివాస్ మరియు యోగ మాస్టర్ దేవనూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షలను ఎటువంటి భయం లేకుండా, పూర్తి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. సరస్వతి కటాక్షం కలిగిన ఈ పెన్నులతో విద్యార్థులు పరీక్షల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ, పట్టుదల మరియు నిరంతర కృషి అవసరమని వారు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించేలా సేవా సంస్థ చేస్తున్న ఈ కృషిని మండల విద్యాధికారి (ఎంఈఓ) విడపు శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడుతున్న తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థకు మరియు జక్కుల శ్రీనివాస్ గారికి ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలియజేసింది.



# మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం డిపోలో మహిళా ఉద్యోగులకు సన్మానం

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఆర్టీసీ డిపోలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ వేల్పుల విజేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె ఖమ్మం డిపోలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను అభినందిస్తూ వారి సేవలను ప్రశంసించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కుటుంబ బాధ్యతలను కూడా సమన్వయం చేసుకుంటున్న మహిళలు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం డిపోలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు డాక్టర్ వేల్పుల విజేత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అలాగే ప్రతిరోజూ బస్టాండ్‌ను పరిశుభ్రంగా ఉంచుతూ సేవలందిస్తున్న స్వీపర్ మహిళలను ప్రత్యేకంగా గుర్తించి శాలువాలతో సన్మానించారు. వారి సేవల వల్లే ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణం లభిస్తుందని అధికారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో అసిస్టెంట్ మేనేజర్ గౌతమి, ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొని మహిళా ఉద్యోగులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది.





# దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**(నేషనల్ వాయిస్) మార్చి 08, పినపాక ప్రతినిధి.**

మణుగూరు మండలం సుందరయ్య నగర్‌లో నిర్వహించిన దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే, పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భక్తులతో కలిసి పూజల్లో పాల్గొని, ప్రాంత ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు, సాదిని సీతయ్య, బానోత్ లక్ష్మణ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజావాణి కి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

కరీంనగర్ జిల్లా కలెక్టర్

ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశం

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**కరీంనగర్, మార్చి 08 నేషనల్ వాయిస్**



ప్రజల సమస్యల పరిష్కార వేదికైన 'ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ఆమె అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ప్రజావాణికి స్వయంగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితులు లేదా అనివార్య కారణాలు ఉన్నప్పుడు మాత్రమే తమకు బదులుగా ఇతర బాధ్యతాయుతమైన అధికారులను డిప్యూట్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో స్వీకరించి, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కలెక్టర్ ప్రధాన ఆదేశాలు: ప్రజల ఫిర్యాదుల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదు.ప్రతి సమస్యను నిర్ణీత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలి.– ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడం ప్రతి ప్రభుత్వ అధికారి ప్రాథమిక బాధ్యత.– ప్రజావాణికి హాజరుకాని అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, సామాన్యుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా అధ్యక్షులకు ఘన సత్కారం

**(నేషనల్ వాయిస్) మార్చి 08, పినపాక ప్రతినిధి.**

పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షుడు విలాసాగరం కోటేశ్వరరావు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను శాలువాతో సత్కరించడం జరిగింది.ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా రాజ్యాధికార పార్టీ అశ్వాపురం మండలం అధ్యక్షులు విలాసాగరం కోటేశ్వరరావు చేతుల మీదుగా మహిళా అధ్యక్షురాలు మద్దెల అన్నపూర్ణ మరియు వ్యవసాయ కూలీ కార్మిక సంఘా అధ్యక్షురాలు బయ్య లింగమ్మ నీ ఇరువురు నీ శాలువాలతో సత్కరించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ మహిళల్ని గౌరవించడం మన సాంప్రదాయం మహిళలకు 1943లో న్యూజిలాండ్ లో మొదటిసారి మహిళలకు ఓటు హక్కు కల్పించడం జరిగింది, ఆ తర్వాత మనకి స్వతంత్రం వచ్చిన తర్వాత 1947లో1950 లో రాజ్యాంగం ద్వారా విద్య హక్కు ఓటు హక్కు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది 1911 లో మొదటిసారి మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఆ తర్వాత 1975లో మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం గా ప్రకటించబడింది రాజ్యాంగంలో హక్కుల కోసం మహిళలు ఎన్నో పోరాటాలతో విజయాలు సాధించుకోవడం జరిగింది మహిళ దినోత్సవం సందర్భంగా మన తీన్మార్ మల్లన్న రాజ్యాధికార పార్టీ లో మహిళలకు ఉన్నతమైన పదవులు కల్పిస్తూ మహిళల పట్ల రాజ్యాంగంలో ఎనలేని కీర్తి ప్రతిష్టలు పెంచడం జరుగుతుశీదని తెలపడం జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండలఅధ్యక్షులు ఇలా సాగరం కోటేశ్వరరావు టిఆర్పి పార్టీ ఉన్నతమైన పీఠం వేసే విధంగా మహిళలను గౌరవిస్తూ శాలువాలతో సత్కరించి పూల గుచ్చాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు మల్లం హైమావతి, ఈశ్వరమ్మ ,భూషయ్య ,హుసేను, సరూప, ఉమా ,పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# మొండికుంట సర్పంచ్ మర్రిసంధ్య మల్లారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం

**నేషనల్ వాయిస్) మార్చి 08, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం సర్పంచ్ మర్రిసంధ్య మల్లారెడ్డి ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన మహిళలకు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమానికి ముందుగా గ్రామానికి చెందిన పగడాల వెంకటరెడ్డి మహిళలను ఉద్దేశించి పాడిన కార్యేషు దాసి – కరణేషుమంత్రి అనే గీతం సబికులను ఆనందపరిచింది. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రిసంధ్య మల్లారెడ్డి మాట్లాడుతూ.... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఒక నాన్నగా, సోదరునిగా, భర్తగా, కుమారునిగా తోడ్పాటు అందజేస్తున్న పురుషులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గృహిణి భీముడు లక్ష్మమ్మ వార్డు సభ్యులు రామిడి శంబారెడ్డి, మూతి రమణి, రామగిరి శశిరేఖ, కొల్లు మంగమ్మ, అంగన్ వాడి టీచర్లు హంసవేణి, సుధ, లత, వివోఏ హైమావతి, ఆశా వర్కర్ కృష్ణవేణి, పారిశుద్ధ్య కార్మికురాలు సౌందర్య, గ్రామ పెద్దలు కాసర బాధ శ్రీనివాస్, మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, పాటి ప్రకాష్ రెడ్డి, వెంగళ భిక్షం రెడ్డి, మూతి నాగరాజు, రామగిరి భాస్కర్ , పసుల లింగయ్య, దారపు శ్రీను, కందాల కృష్ణమూర్తి, గ్రామస్తులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నెక్కొండ 08 మార్చి నేషనల్ వాయిస్**

మండలంలోని అప్పలరావుపేట గ్రామానికి చెందిన వడ్డే వేణుగోపాల్ పుష్ప దంపతుల కుమార్తె డాక్టర్ స్పందన వివాహ వేడుక వరంగల్ నగరంలోని హంటర్ రోడ్‌లో గల ఆకుతోట ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయత్ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ హాజరై వరుడు అఖిల్ కుమార్, వధువు స్పందన లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య గారు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ గారు, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్ కె అబ్దుల్ నబీ, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, గుజ్జేటి దామోదర్, బంధు లక్ష్మణ్, వడ్డే సురేష్, బిఆర్ఎస్ యువ నాయకులు బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్, తిప్పని సుభాష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నూతన దంపతులకు అందరూ కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు.



# సామిల్, టింబర్ డిపో ను ప్రారంభించిన శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ 08 మార్చి నేషనల్ వాయిస్**

నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామానికి చెందిన కాసోజు శ్రీధర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర సామిల్, టింబర్ డిపో మండలలోని అమీన్ పేట గ్రామం లో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి రిబ్బన్ కట్ చేసి మిషన్ యొక్క స్టార్ట్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, మాజీ ఖస్త్ర చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి నాయకులు షైక్ షబ్బీర్ చల్లా రగోత్తం రెడ్డి వార్డ్ సభ్యులు మహ్మద్ అమీర్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి చిన్నకోరపోల్ చేరుముందు తండా సర్పంచ్ కునూసూత్ శ్రీనివాస్ ఇదునూరి ప్రభాకర్ బొల్లికొండ మాజీ సర్పంచ్ బానోత్ శ్రీధర్ డప్పు వెంకన్న చంద్రు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నేషనల్ వాయిస్) మార్చి 08, పినపాక ప్రతినిధి.**

ఈ రోజు అశ్వాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్పంచ్ బానోత్ సదర్ లాల్ ఆధ్వర్యంలో అశ్వాపురం జూప్ట్రషె డాక్టర్ సంకీర్తన, వెటర్నరీ డాక్టర్ రుబీనా ఫర్వీన్ ని సన్మానించడం తో పాటు మహిళా పాలక వర్గ సభ్యులు రాగం సరిత, వేములపల్లి హాశిత, కనతాల ధనలక్ష్మీ, జరుపుల కౌసల్య, చింతల అనుపమ, చిక్కా పద్మ, మొరవినేని చంద్రకళ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుళ్ళూరీ ప్రకాష్ పంచాయతీ కార్యదర్శి కందిమళ్ల శ్రీకాంత్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు







# మొండికుంటగ్రామ పంచాయతీని సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి

**(నేషనల్ వాయిస్) మార్చి 08, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీలో ఈరోజు జిల్లా పంచాయతీ అధికారి సుధీర్ పర్యటించారు. పంచాయతీలోని డంపింగ్ షెడ్ లో ఉన్న వ్యర్థాలను పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త వేరుగా సేకరించి తడి చెత్త ద్వారా వర్మి కంపోస్టు తయారుచేసి మొక్కలకు ఉపయోగించాలని సర్పంచ్ మర్రి సంధ్య కు సూచించారు ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రుడు మేడవరపు సుధీర్ పారిశుద్ధ్య కార్మికులకు రావలసిన నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, మర్రి సంధ్య, ఎంపిడిఓ ముత్యాలరావు,వార్డు మెంబర్లు రామిడి శంభారెడ్డి, మూతి రమణి, రామగిరి శశిరేఖ, కొల్లు మంగమ్మ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నేషనల్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 08**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మండలం రామాజిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.రామాజిపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులు కోల.మాధవి మల్లేష్ గౌడ్ దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాన్ని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తమకు ప్రభుత్వం కల్పించిన ఈ ఇల్లు కల నిజం కావడంతో ఎంతో ఆనందంగా ఉందని,ఇందుకు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ,ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు.ఇల్లు లేని పేదలకు గౌరవప్రదమైన జీవితం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# బ్రోచర్ లాంచ్ చేసిన బాణాల లక్ష్మణ్

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

వినోద్ కరాటే అకాడమీ నిర్వాహకులు సిహెచ్ వినోద్ కుమార్ నిర్వహిస్తున్న, తెలంగాణ ఏపీ ఇంటర్ స్టేట్ లెవెల్ సోడోకాన్ కరాటే 2026 , పోటీలను .ఈనెల 15వ తారీఖున ఎంబి గార్డెన్స్ నందు నిర్వహిస్తున్నారు ,దానికి సంబంధించిన బ్రోచెర్ ను ఆదివారం సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ లాంచింగ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తారీఖున పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ,స్టేట్ లెవెల్ పోటీలను ఆదరించి వాటిని జయప్రదం ,చేయవలసిందిగా కోరుకున్నారు, వినోద్ ఎన్నో సంవత్సరాలుగా ,ఈ కరాటే పోటీలు నిర్వహిస్తూ విద్యార్థిని,విద్యార్థులలో కరాటే పట్ల ఆకర్షితులయ్యేలా, కరాటే ఆవశ్యకతను దాని లాభ నష్టాలను వివరిస్తూ అనేక స్కూల్ నందు పాఠాలు నిర్వహిస్తున్నారని తెలియపరిచారు, వినోద్ నిర్వహించే పోటీలకు ప్రజాదరణ ఉంటుందని , అతను పడుతున్న శ్రమకు తగ్గ ప్రతి ఫలం లభించాలని తెలియజేశారు




# వివాహ వేడుకలో పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం, పాలేరు గ్రామానికి చెందిన దాసరి వెంకన్న కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దంపతులు .



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

ఖమ్మం కార్పొరేషన్ 53వ డివిజన్లోని శ్రీరామ కృప అపార్ట్మెంట్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సోదరీమణులు కలిసి కేక్ కటింగ్ చేసి ఆనందంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య హాజరై మహిళా మణులను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు కార్పొరేటర్ కి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాక సమాజ అభివృద్ధికి కూడా ప్రధాన ఆధారం అని తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగుతూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని అన్నారు. మహిళల శక్తి, ధైర్యం, సేవా భావం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ మహిళలు, కుటుంబ సభ్యులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# 99 రోజుల ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక పనులు చేసిన గ్రామ సర్పంచ్ బోయిన వేణు

**ఖమ్మం బ్యూరో నేషనల్ వాయిస్ మార్చి 08**

నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుద్య పనులు గ్రామ సర్పంచ్ బోయిన వేణు స్వయంగా చేశారు.. ఇంటి ఆవరణలో ఉన్న చెత్తాచెదారం ను శుభ్రపరిచరి సేంద్రియ ఎరువులు తయారీకి పంచించారు....ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సూరేపల్లి ప్రేమ కుమార్ బైరు లక్ష్మీనారాయణ వార్డు నెంబర్లు లక్క నాగరాజు కాలింగ్ వీరబాబు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు....






# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**(నేషనల్ వాయిస్) మార్చి 08, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో బ్యాండ్ విద్వాంసుడు, తన విద్య వల్ల ఎన్నో కుటుంబాలకు ఉపాధి కల్పించిన బ్యాండ్ మేస్త్రి కొల్లు ముత్తయ్య ఆదివారం తెల్లవారుజామున అకాల మరణం చెందడంతో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కాసర బాధ శ్రీనివాస్, వారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలను అందజేశారు. అనంతరం ఆయన అంత్యక్రియలో పాల్గొని పాడే మోసి ఆయన గ్రామ ప్రజలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాముల రమేష్, గొడ్డు గొర్ల వెంకన్న, చేను శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

# త్వరలోనే తెలంగాణలో ఉచిత స్కూటీలు

ఇప్పుడు విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇవ్వడం ద్వారా వారి విద్యకు, స్వావలంబనకూ మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.హైదరాబాద్‌కు కాలుష్య విముక్తినగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు మరో భారీ నిర్ణయాన్ని సీఎం ప్రకటించారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దడంలో కాలుష్యమే పెద్ద అడ్డంకిగా మారిందని, ఇది నాన్ లివింగ్ సిటీగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే 2026 డిసెంబర్ నాటికి హైదరాబాద్‌లో 100 శాతం ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. డిసెంబర్ 9వ తేదీలోపు నగరంలో డీజిల్ బస్సులు కనిపించవని, ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులన్నింటినీ జిల్లాలకు తరలిస్తామని తెలిపారు. నగర ప్రజల కోసం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామన్నారు.అంతేకాకుండా, నగరంలో తిరిగే పెట్రోల్, డీజిల్ ఆటోలను కూడా ఎలక్ట్రిక్ వాహనాలుగా మారుస్తామని చెప్పారు. ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేస్తే 'జీరో ట్యాక్స్' విధిస్తామని, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను వెలుపలికి తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## మహిళా జర్నలిస్టులకు సత్కారం

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా నిలుస్తోందని, ఆ వారధికి సారథులుగా ఉన్న మహిళా జర్నలిస్టులను సత్కరించుకోవడం సంతోషంగా ఉందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ మహిళా జర్నలిస్టులను ఘనంగా సత్కరించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన మహిళలకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు డిజిటల్ కరెన్సీ రూపంలో కానుకలు అందజేశారు. రెండేళ్ల ప్రజాపాలనలో వచ్చిన మార్పులకు ఆడబిడ్డలే ప్రత్యక్ష సాక్షులని, తన ప్రభుత్వానికి వారే బ్రాండ్ అంబాసిడర్లని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656